
సూర్య
www.suryaa.com

# ప్రజ్ఞ

suryaapragna71@gmail.com
బుధవారం 24 జూలై 2024
పేజీలు 8




ఆర్థిక సర్వే 2లో...







# ఎమర్జెన్సీకి యాభై ఏళ్ళు


APPSC/TGPSC జనరల్‌స్టడీస్

SSC, RRB REASONING









# ఆర్థికసర్వే 2023-24




కేంద్ర ప్రభుత్వం 2024-25 బడ్జెట్‌ను జూలై 23న పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో జూలై 22న 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక సర్వేను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వృద్ధి రేటు 6.5-7 శాతం మధ్యన ఉంటుందని ఆర్థిక సర్వే అంచనా వేసింది. గత ఆర్థిక సంవత్సరం (2023-24)లో వృద్ధి రేటు 8.2 శాతంగా ఉంది.

**ఆర్థిక సర్వే నివేదిక ప్రధాన అంశాలు....**

**గ్రామీణాభివృద్ధిలో ప్రగతి**

గ్రామీణాభివృద్ధిలో ప్రభుత్వం ఎంతో ప్రగతి సాధించింది. గత తొమ్మిదేళ్లలో, పీఎం ఆవాస్ గ్రామీణ్ పథకం (2024 జులై జులై 10 నాటికి) కింద పేదల కోసం 2.63 కోట్ల ఇళ్లు నిర్మించింది.

**ఉపాధి, నైపుణ్యాభివృద్ధి**

MGNREGS: మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం స్థిరమైన జీవనోపాధి కల్పించడంలో ఒక అసెట్ క్రియేషన్ ప్రోగ్రామ్‌గా మారింది. బేర్‌ఫుట్ టెక్నీషియన్స్ (BFT), UNNATI స్కిల్లింగ్ ప్రాజెక్ట్ వంటి కార్యక్రమాలు కార్మికుల నైపుణ్యాలను పెంచుతున్నాయి.

**ప్రాథమిక సౌకర్యాలు**

**మరుగుదొడ్లు:** స్వచ్ఛ భారత్ మిషన్-గ్రామీణ్ కింద 11.57 కోట్ల మరుగుదొడ్లు, 2.39 లక్షల కమ్యూనిటీ టాయిలెట్ కాంప్లెక్స్‌లు నిర్మించింది.

**కుళాయి నీరు:** జల్ జీవన్ మిషన్ 11.7 కోట్ల కుటుంబాలకు కుళాయి నీటి కనెక్షన్‌లను అందించింది.

సౌభాగ్య పథకం 2019 మార్చి నాటికి 21.4 కోట్ల గ్రామీణ కుటుంబాలకు విద్యుత్తు సౌకర్యం అందించిది.

**డిజిటల్ ఇండియా:** డిజిటల్ ఇన్‌క్లూజన్‌ను ప్రోత్సహిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పుడు 4.29 లక్షల సాధారణ సేవా కేంద్రాలు పనిచేస్తున్నాయి.

**రోడ్లు:** గ్రామ సడక్ యోజన 2014-15 నుంచి 15.14 లక్షల కి.మీ రోడ్ల నిర్మాణాన్ని చేపట్టింది, కనెక్టివిటీని మెరుగుపరిచింది.

**ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు:** 1.58 లక్షల సబ్ సెంటర్లు, 24,935 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పాటు చేశారు. 5,480 కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు అందుబాటులోకి తీసుకొచ్చారు. 1.6 లక్షలకు పైగా ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ గా అప్‌గ్రేడ్ అయ్యాయి.

**సమగ్ర శిక్షా అభియాన్:** పాఠశాల మౌలిక సదుపాయాలను మెరుగుపరిచారు. ఉచిత ఆన్‌లైన్ ఛానెల్‌లు, స్టడీ మెటీరియల్స్ ద్వారా డిజిటల్ లెర్నింగ్‌ను ప్రోత్సహించారు.

**బ్యాంకింగ్:** 9.79 కోట్ల మంది లబ్ధిదారులు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల కింద రిజిస్టర్ చేసుకున్నారు. గ్రామీణ సహకార బ్యాంకుల కింద 0.19 కోట్ల మంది లబ్ధిదారులు రిజిస్టర్ చేసుకున్నారు. అలానే 465.42 లక్షల కొత్త కిసాన్ క్రెడిట్ కార్డులు మంజూరు చేశారు. ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన కింద 35.7 కోట్ల రూపే డెబిట్ కార్డులు జారీ అయ్యాయి.

**ఉద్యోగాలపై కృత్రిమ మేధ (ఏఐ) ప్రభావం**

కొన్ని రంగాల్లోని ఉద్యోగాలపై కృత్రిమ మేధ (ఏఐ) ప్రభావం తప్పదని ఆర్థిక సర్వే హెచ్చరించింది. భవిష్యత్‌లో అన్ని రంగాల్లోని ఉద్యోగాల స్వరూప, స్వభావాలను ఏఐ మార్చి వేస్తుందని తెలిపింది. విద్యుత్, ఇంటర్నెట్ లానే ఏఐ కూడా నిత్య జీవితంలో తప్పనిసరిగా మారుతోందని, ఏఐ కారణంగా కస్టమర్ సర్వీసెస్ వంటి రంగాల్లో ఆటోమేషన్ పెరిగి ఉద్యోగాలు పోతాయని




హెచ్చరించింది.

**చైనా నుంచి మరింత ఎఫ్‌డీఐ**

చైనా నుంచి మరిన్ని విదేశీ ప్రత్యక్ష పెట్టుబడు (ఎఫ్‌డీఐ)లు ఆకర్షించేందుకు దృష్టి పెట్టాలని ఆర్థిక సర్వే ప్రభుత్వాన్ని కోరింది. తద్వారా అమెరికా, ఈయూ వంటి దేశాలకు మన ఎగుమతులు మరింత పెంచుకోవచ్చని సూచించింది. గత పాతికేళ్లలో మన దేశానికి వచ్చిన మొత్తం ఎఫ్‌డీఐలో చైనా వాటా కేవలం 0.37 శాతం (250 కోట్ల డాలర్లు) మాత్రమే.

**మానసిక ఆరోగ్యం ముఖ్యమే...**

ప్రజల మానసిక ఆరోగ్యం, ఆహార అలవాట్లపైనా దృష్టి పెట్టాల్సిన సమయం ఆసన్నమైంది మానసిక ఆరోగ్యం ప్రభావం వ్యక్తుల మీదేగాక, దేశ అభివృద్ధిపైనా ఉంటుందని తెలిపింది.

**తగ్గిన పేదరికం**

భారతదేశంలో 2013-14 నాటికి 29.17 శాతంగా ఉన్న పేదరికం 2022-23 నాటికి 11.28 శాతానికి తగ్గింది. గడిచిన తొమ్మిదేళ్లలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో 5.94 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారు.

- 2022-23లోని ఇంటింటికీ వినియోగ వ్యయం సర్వే ప్రకారం గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నివాసస్థాయి వ్యయం పెరిగింది.
- 2023-24 ఆర్థిక సంవత్సరంలో S&P Global Ratings భారతదేశ సార్వత్రిక క్రెడిట్ రేటింగ్‌ని 'స్థిరం' నుంచి 'సానుకూలం' కి అప్‌గ్రేడ్ చేసింది.
- భారతదేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం 2023-24 ఆర్థిక సంవత్సరంలో 5.4 శాతం కి తగ్గింది.
- 2022-23లో ఉద్యోగుల భవిష్యనిధి కార్యాలయం లో కొత్తగా కోటీ 31 లక్షల ఉద్యోగులు నమోదు అయ్యారు.
- పెరుగుతున్న ఫ్యాక్టరీ ఉద్యోగాల ద్వారా కంప్యూటర్, ఎలక్ట్రానిక్స్, రబ్బరు, ప్లాస్టిక్ ఉత్పత్తుల రంగాల్లో భారీ ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి.
- భారత ప్రభుత్వం చమురు ధరలు తగ్గించడం, ద్రవ్యోల్బణాన్ని తగ్గించడంలో సహాయపడింది.
- ఆర్థిక సంవత్సరం 2023-24లో వస్తు సేవల పన్ను వసూళ్లు 12.7 శాతం పెరిగాయి.
- భారతదేశంలో మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ ప్రకారం 2015-16, 2019-21 మధ్య గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పేదరికం తగ్గింది.
- అంతర్జాతీయ సరఫరా గొలుసు (ఇంటర్నేషనల్ సప్లై చైన్) అంతరాయాలపై ఉన్నప్పటికీ, భారతదేశంలో FY24లో దేశీయ ద్రవ్యోల్బణం తగ్గింది.
- పన్ను రూళ్లను సరళీకరించడం ద్వారా కేంద్ర ప్రభుత్వ ఆదాయం పెరిగింది.
- భారతదేశం FY22 నుంచి FY24 మధ్యకాలంలో ఉన్నత వృద్ధి, తక్కువ ద్రవ్యోల్బణ మార్గంలో ప్రయాణించింది.
- 2015-16 నుంచి 2019-21 మధ్య పేదరికం హెడ్‌కౌంట్ రేషియో వేగంగా తగ్గింది.
- ప్రభుత్వం EPFO సభ్యత్వ సంఖ్య 2015-16 నుంచి 2023-24 వరకు 8.4 శాతం వార్షిక వృద్ధి రేటు తో పెరిగింది.
- విద్యుత్ వినియోగం FY24లో 6.7 శాతం పెరిగింది.
- 2015-16, 2019-21 మధ్య ద్రవ్యోల్బణం తగ్గింది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ప్రజలు మెరుగైన జీవన స్థాయి అనుభవించారు.
- భారతదేశం 2023-24 ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం నియంత్రణలో ముందుంది.
- భారతదేశంలో చిన్న, మధ్య తరహా పరిశ్రమలు పెద్ద మొత్తంలో ఉపాధి కల్పిస్తున్నాయి.
- 2023-24 ఆర్థిక సంవత్సరంలో EPFOసభ్యుల మొత్తం సంఖ్య 29.9 కోట్లకు చేరింది
- GST వసూళ్లు పన్ను సంవత్సరంలో సగటున 12.7 శాతం పెరిగాయి.
- భారతదేశంలో రిటైల్ ద్రవ్యోల్బణం FY24 లో 5.4 శాతం కి తగ్గింది.
- భారతదేశం ఆర్థిక వృద్ధిని అందుకోవడం, ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడంలో ముందుంది.
- భారత ప్రభుత్వం చమురు ధరలను తగ్గించడం ద్వారా ద్రవ్యోల్బణాన్ని నియంత్రించింది.
- డిజిటల్ ఇండియా ప్రోగ్రామ్ FY24లో 50 లక్షల కొత్త డిజిటల్ ఉద్యోగాలను సృష్టించింది.
- దేశంలో విద్యా స్థాయి గణనీయంగా మెరుగుపడింది.
- పీఎం కిసాన్ పథకం ద్వారా 2023-24లో 12 కోట్ల రైతులకు ఆర్థిక సహాయం అందింది.
- వ్యవసాయంలో యాంత్రీకరణను ప్రోత్సహించడం ద్వారా అన్నదాతలకు పంటల సాగులో ప్రోత్సాహకంగా నిలిచింది.
- 2022-23లో భారత్‌లో నిరుద్యోగిత రేటు 3.2 శాతానికి తగ్గింది.
- ఆటోమొబైల్ రంగంలో పెట్టుబడులు పెరిగాయి.
- కేంద్ర ప్రభుత్వం 2016 నుంచి 2024 జూన్ 2 నాటికి పీఎం ఉజ్వల యోజన గృహాలకు 10.3 కోట్ల LPG కనెక్షన్‌లను అందించింది

**2024-25 బడ్జెట్**

- 2024- 25 బడ్జెట్ అంచనాలు రూ.48.21 లక్షల కోట్లు.
- తొమ్మిది సూత్రాల ఆధారంగా బడ్జెట్ రూపకల్పన.
- ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పొడిగింపు
- ప్రధాన పంటలన్నింటికీ కనీస మద్దతు ధర
- ఏపీ అభివృద్ధికి రూ.15వేల కోట్ల రూపాయిలు
- పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి సహాయం

**బడ్జెట్ పై ప్రత్యేక కథనం వచ్చే వారం...**

# నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతి అడ్మిషన్లు

దేశవ్యాప్తంగా ఉన్న నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతి ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది. దరఖాస్తుల ప్రక్రియ జులై 16 నుంచి ప్రారంభమైంది. 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు సెప్టెంబరు 16వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవచ్చు. దేశంలోని 653 విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష నిర్వహిస్తారు. 1-5-2013 నుంచి 31-7-2015 మధ్య జన్మించిన వారు అర్హులు. తెలంగాణలో 9, ఆంధ్ర ప్రదేశ్‌లో 15 జవహార్ నవోదయ విద్యాలయాలున్నాయి.

**రాత పరీక్ష విధానం :**

రాత పరీక్ష ఆయా తేదీల్లో ఉదయం 11.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు జరుగుతుంది. మొత్తం 3 విభాగాల నుంచి 80 ప్రశ్నలకు 100 మార్కులకు పరీక్ష జరుగుతుంది. మెంటల్ ఎబిలిటీలో 40 ప్రశ్నలకు 50 మార్కులు, అర్థమెటిక్ నుంచి 20 ప్రశ్నలకు 25 మార్కులు, ల్యాంగ్వేజ్ టెస్ట్ నుంచి 20 ప్రశ్నలకు 25 మార్కులకు పరీక్ష ఉంటుంది. మొత్తం 2




గంటల్లో పరీక్ష రాయాలి. ఆఫ్‌లైన్ విధానంలో పరీక్ష జరుగుతుంది. ఓఎమ్మార్ షీట్‌పై సమాధానాలను గుర్తించాల్సి ఉంటుంది. నెగెటివ్ మార్కింగ్ ఉంటుంది. ప్రతి తప్పు సమాధానానికి 1.25 మార్కుల చొప్పున కోత ఉంటుంది. రాత పరీక్ష స్థానిక భాషల్లో కూడా నిర్వహిస్తారు. తెలుగుతో సహా ఇంగ్లిష్, హిందీ, మరాఠీ, ఉర్దూ, ఒరియా, కన్నడ వంటి అన్ని స్థానిక భాషల్లో పరీక్షలు నిర్వహిస్తారు.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 16

విద్యార్థులు పూర్తి వివరాలకు https://navodaya.gov.in/nvs/en/Home వెబ్‌సైట్ చూడొచ్చు.

**సంస్కృత విశ్వవిద్యాలయంలో పీజీ స్పాట్ అడ్మిషన్స్**

తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం (సెంట్రల్ యూనివర్సిటీ)- పీజీ ఫుల్ టైమ్/రెగ్యులర్ ప్రోగ్రామ్‌లలో మిగిలిన సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ఆచార్య, ఎంఏ (శబ్ద బోధ/ హిందీ), ఎమ్మెస్సీ(కంప్యూటర్స్/యోగ థెరపీ), ఎంఏఐఎంటీ ప్రోగ్రామ్‌లలో సీట్లు ఉన్నాయి. సీయూఈటీ అర్హత పొందినవారు, నాన్ సీయూఈటీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.

**అర్హత** - ఆచార్య ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి మూడేళ్ల డిగ్రీ/శాస్త్రి కోర్సు పూర్తిచేసి ఉండాలి. డిగ్రీ స్థాయిలో సెకండ్ లాంగ్వేజ్‌గా సంస్కృతం చదివి ఉండాలి. ఎంఏ హిందీకి ఏదేని డిగ్రీ పూర్తిచేసి సెకండ్ లాంగ్వేజ్‌గా/ఒక సబ్జెక్ట్‌గా హిందీ చదివి ఉండాలి. ఎంఏ శబ్దబోధ ప్రోగ్రామ్‌నకు సమ్మానిత శాస్త్రి కోర్సు ఉత్తీర్ణులు, ఎమ్మెస్సీ కంప్యూటర్ సైన్స్ ప్రోగ్రామ్‌నకు కంప్యూటర్ సైన్స్ ఒక సబ్జెక్ట్‌గా ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఇంటర్/డిగ్రీ స్థాయిలో సంస్కృతం ఒక సబ్జెక్ట్‌గా చదివి ఉండాలి.

దరఖాస్తు ఫీజు: రూ.300

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: జూలై 31

సీయూఈటీ అభ్యర్థులకు దరఖాస్తు లింక్: https://nsk-tucuet.samarth.edu.in

నాన్ సీయూఈటీ అభ్యర్థులకు దరఖాస్తు లింక్: https://nsktuadmission.samarth.edu.in

వెబ్‌సైట్: WWW.nsktu.ac.in



# ఎమర్జెన్సీకి యాభై ఏళ్ళు




**1975 జూన్ 25న భారతదేశంలో జాతీయ అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించారు. దీనిని నిరసిస్తూ ప్రతి సంవత్సరం జూన్ 25న రాజ్యంగ హత్యా దినంగా పాటించాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ప్రకటించారు. 18వ లోక్‌సభ ప్రారంభ రోజున జాతీయ అత్యవసర పరిస్థితి విధించి 49 సంవత్సరాలు పూర్తయి 50వ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంలో ప్రధానమంత్రి మోడీ, నాడు ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన నాయకులకు నివాళులర్పించారు. భారతదేశ చరిత్రలో 1975 ఎమర్జెన్సీని చీకటి కాలంగా పేర్కొంటూ స్పీకర్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దీంతో దేశప్రజలు 'ఎమర్జెన్సీ' పై దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో అత్యవసర పరిస్థితి అంటే ఏమిటి? ఎందుకు విధిస్తారు? పర్యవసానాలేంటి?... నాడు అసలు ఇందిరాగాంధీ అత్యవసరపరిస్థితిని ఎందుకు విధించారు?.... మొదలైన అంశాలను తెలుసుకుందాం...**

**అత్యవసర పరిస్థితి అంటే ...?**

అంతర్గత లేదా బాహ్య కారణాల వల్ల దేశ ఐక్యత, సమగ్రతలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉంటే అటు వంటి క్లిష్ట సమయంలో దేశాన్ని కాపాడటానికి కేంద్ర ప్రభుత్వానికి లభించే అపరిమిత అధికారాలే అత్యవసర అధికారాలు. భారత రాజ్యాంగంలో 352, 356, 360 నిబంధనలు అత్యవసర అధికారాలను గురించి వివరిస్తాయి.

**భారతరాజ్యాంగం - అత్యవసర అధికారాలు ః -**

రాజ్యాంగ రచనా సమయంలో దీనిపై చర్చ జరిగింది. అత్యవసర పరిస్థితులలో కేంద్రానికి విశేష అధికారాలుండాలని లేకపోతే దేశ ఐక్యతకు భంగం కలుగుతుందని టి.టి. కృష్ణమాచారి, డా॥ అంబేద్కర్, అల్లాడి కృష్ణస్వామి అయ్యర్ వంటివారు భావించారు. కె.టి. షా, దేశ్‌ముఖ్, హెచ్.వి. కామత్ వంటివారు ఈ నిబంధనలను వ్యతిరేకిస్తూ, కేంద్ర ప్రభుత్వానికి అపరిమిత అధికారాల వల్ల నిరంకుశత్వానికి దారితీయొచ్చని అన్నారు. ఐతే వీటిని ప్రయోగించే అవసరం రాకపోవచ్చని అంబేద్కర్ అభిప్రాయపడ్డారు.

**అత్యవసర అధికారాలు ః**

రాజ్యాంగంలోని 18వ భాగంలో 352 నుండి 360 వరకు గల నిబంధనలు రాష్ట్రపతి విధించే అత్యవసర పరిస్థితులకు సంబంధించినవి.

ఇవి 3 రకాలు ః

1) జాతీయ అత్యవసర పరిస్థితి (నిబంధన 352)
2) రాజ్యాంగ అత్యవసర పరిస్థితి (నిబంధన 356)
3) ఆర్థిక అత్యవసర పరిస్థితి (నిబంధన 360)

**1). జాతీయ అత్యవసర పరిస్థితి (నేషనల్ ఎమర్జెన్సీ)**

352 నిబంధన కింద జాతీయ అత్యవసర పరిస్థితిని క్రింది కారణాలచే విధిస్తారు.

**1. బాహ్య కారణాలు** (లేదా) బాహ్య అత్యవసర పరిస్థితి ః విదేశాలతో యుద్ధాలు జరుగుతున్న సందర్భంలో విధిస్తారు.

**2. అంతర్గత కారణాలు** (లేదా) అంతర్గత అత్యవసర పరిస్థితి ః దేశం లోపల అదుపు చేయలేని విధంగా కల్లోలాలు చెలరేగి సాయుధ తిరుగుబాటు జరుగుతున్న సందర్భంలో విధిస్తారు.

**జాతీయ అత్యవసర పరిస్థితి ఎవరు విధిస్తారు ః**

- 352 (1) నిబంధనను అనుసరించి పైన పేర్కొన్న బాహ్య, అంతర్గత కారణాలు దృష్ట్యా రాష్ట్రపతికి జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటించే అధికారం కలదు.
- 352(2) నిబంధనను అనుసరించి రాష్ట్రపతి విధించిన జాతీయ అత్యవసర పరిస్థితి ప్రకటనకు సంబంధించి మార్పులు చేసే అధికారం, రద్దు చేసే అధికారం రాష్ట్రపతికే కలదు.
- 352(3)నిబంధనను అనుసరించి కేంద్ర క్యాబినెట్ లిఖితపూర్వక సలహాననుసరించి మాత్రమే రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితి విధించాలి.

**రాష్ట్రపతి ప్రకటన, ఆమోదం ః**

- రాష్ట్రపతి విధించిన ప్రకటనను '30 రోజుల లోపు పార్లమెంట్ ఉభయసభలు 2/3 వంతు మెజారిటీతో విడివిడిగా ఆమోదించాలి.
- ఆమోదించే సమయానికి ఒకవేళ లోక్‌సభ రద్దయి ఉంటే రాజ్యసభ 2/3 వంతు మెజారిటీతో ఆమోదించినా సరిపోతుంది.
- రాజ్యసభ ఆమోదించిన తర్వాత జాతీయ అత్యవసర పరిస్థితి ఇంకా కొనసాగుతున్న సమయంలో తిరిగి ఏర్పడిన నూతన లోక్‌సభ 30 రోజుల లోపు 2/3 వంతు మెజారిటీతో ప్రకటనను ఆమోదించాలి.
- ఒకసారి పార్లమెంట్ ఆమోదం పొందితే అత్యవసర పరిస్థితి ఆరు నెలల వరకు అమలులో ఉంటుంది. ఈ విధంగా ఆర్నెల్లకోసారి పార్లమెంట్ ప్రత్యేక మెజారిటీతో ఆమోదించి అత్యవసర పరిస్థితిని ఎన్ని పర్యాయాలైనా పొడిగించవచ్చు.



**1975 అత్యవసర పరిస్థితి ః-**

1975లో అత్యవసర పరిస్థితి విధించడానికి కారణాలు తెలుసుకుందాం.

దేశంలో నాడు అనేక రాష్ట్రాలలో అవినీతి, నిరుద్యోగం, ధరల పెరుగుదల తదితర కారణాలతో ప్రజలలో అసంతృప్తి, దేశంలో అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నాయి. బీహార్‌లో జయప్రకాశ్ నారాయణ్ అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమం ప్రారంభించారు. విద్యార్థులు, మధ్యతరగతి ప్రజలు దీనికి ఆకర్షితులయ్యారు. గుజరాత్‌లోని నవనిర్మాణ్ ఆందోళన కారణంగా కాంగ్రెస్ ప్రభుత్వం కూలిపోయింది. మరోవైపు జార్జ్ ఫెర్నాండెజ్ నేతృత్వంలో రైల్వేలలో సమ్మె జరిగింది. ఈ పరిస్థితులలో ఇందిరాగాంధీ ఎన్నిక చెల్లదని కోర్టు తీర్పు రావడంతో ఆందోళనకు మరింత బలం చేకూరింది. తక్షణమే ఇందిర రాజీనామా చేయాలని విపక్షాలు డిమాండ్ చేసాయి. సుప్రీంకోర్టు ఉత్తర్వులతో ప్రధానిగా కొనసాగాలన్న ఇందిరాగాంధీ నిర్ణయానికి వ్యతిరేకంగా 1975 జూన్ 25న ప్రతిపక్షాలు ఢిల్లీలో రామ్‌లీలా మైదానంలో భారీ ర్యాలీ నిర్వహించాయి. పరిస్థితులు తనకు వ్యతిరేకంగా మారటంతో చివరి ఆమె అస్త్రంగా ఎమర్జన్సీని విధించారు. మంత్రి మండలిని సంప్రదించకుండా జూన్ 25 అర్ధరాత్రి ఇందిరాగాంధీ ఆదేశాలతో నాటి రాష్ట్రపతి వెంటనే ఎమర్జెన్సీ విధించారు.

అత్యవసర పరిస్థితి ప్రకటన వెలువడిన వెంటనే ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేసి జైళ్ళలో నిర్భందించారు. జయప్రకాష్ నారాయణ్, వాజ్‌పేయి, విజయ రాజ్ సింధియా, మొరార్జీదేశాయ్, ములాయం సింగ్ యాదవ్, అద్వానీ, జ్యోతిబసు వంటి నాయకులపై మీసా (మెయింటనెన్స్ ఆఫ్ ఇంటర్నల్ సెక్యూరిటీ యాక్ట్) తో పాటు పలు చట్టాల కింద కేసులు పెట్టారు. దేశ వ్యాప్తంగా లక్షలాది మంది ఉద్యమకారులను అరెస్టు చేసారు. వార్తాపత్రికలపై సెన్సార్‌షిప్ విధించారు. ప్రభుత్వం రేడియోలో వార్తలను ప్రసారం చేసేది. అవి మాత్రమే ప్రజలకు చేరేవి. భారతదేశంలో జనాభా నియంత్రణకు చర్యలు చేపట్టాలని అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ కుమారుడు సంజయ్‌గాంధీ భావించాడు. వివాహం కాని పురుషులకు సైతం కుటుంబనియంత్రణ ఆపరేషన్లు చేశారు. ప్రజల ప్రాథమిక హక్కులపై ఆంక్షలు విధించారు. ప్రజలు జీవించే హక్కు (359 నిబంధన) తో పాటు అన్ని హక్కులు కోల్పోయారు. అత్యవసర పరిస్థితి కాలంలో తమ చర్యల సానుకూలత కోసం, అధికారాన్ని నిలుపుకోవడానికి ఇందిరా ప్రభుత్వం ప్రధానంగా మూడు రాజ్యాంగ సవరణలు చేసింది. అవి 1975లో 38వ, 39వ, 1976లో చేసిన 42వ రాజ్యాంగ సవరణ.

38వ రాజ్యాంగ సవరణ ప్రకారం రాష్ట్రపతి విధించిన అత్యవసర పరిస్థితిని, రాష్ట్రపతి-గవర్నర్లు- లెఫ్ట్‌నెంట్ గవర్నర్లు జారీ చేసే ఆర్డినెన్స్‌లను కోర్టుల న్యాయ సమీక్షాధికార పరిధి నుండి తప్పించారు. 39వ రాజ్యాంగ సవరణను రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, లోక్‌సభ స్పీకర్ ఎన్నికకు సంబంధించిన అంశాలేవీ న్యాయ సమీక్ష పరిధిలోకి రాకుండా ఉండేలా రూపొందించారు.

కేంద్ర ప్రభుత్వ అధికారాలు, ప్రధాని అధికారాలను మరింతగా పెంచేలా 42వ రాజ్యాంగ సవరణ రూపొందింది. రాష్ట్ర చట్టాలను అధిగమించేందుకు, దేశంలోని ఏ ప్రాంతంలోనైనా కేంద్ర దళాలు మోహరించేందుకు, జాతి విద్రోహ కార్యక్రమాల సందర్భంలో ప్రాథమిక హక్కులను ఆసాంతం నిరాకరించే చట్టాలు అమలు చేసేందుకు, కేంద్ర,రాష్ట్ర శాసనసభల కాలపరిమితిని సైతం పెంచేందుకు ఈ సవరణ వీలు కల్పించింది. ప్రాథమిక హక్కులపై ఆదేశ సూత్రాలకు ఆధిక్యత కల్పించారు.

**ఎమర్జెన్సీ తొలగింపు....**

1977 మార్చిలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించారు. 1977 మార్చి 21న ఎమర్జెన్సీ తొలగించారు. 1977 ఎన్నికలలో ఇందిరాగాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ ఓడిపోయింది. జనతాపార్టీ నేతృత్వంలోని కూటమి అధికారం కైవసం చేసుకుంది. 1978లో చేసిన 44వ రాజ్యాంగ సవరణ ద్వారా అత్యవసర పరిస్థితి విధించిన సందర్భంగా తొలగించిన అన్ని నిర్బంధాలను తీసివేసి ప్రజలకు గతంలో ఉన్న హక్కులు కల్పించారు. రాష్ట్రపతి జారీ చేసిన అత్యవసర పరిస్థితి ప్రకటనను తిరిగి న్యాయసమీక్ష పరిధిలోనికి తెచ్చారు.

**44వ రాజ్యాంగ సవరణ**

44వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రకరణ 352లోని అంతర్గత కల్లోలం అనే పదాన్ని తొలగించి దాని స్థానంలో సాయుధ తిరుగుబాటు అనే పదాన్ని చేర్చారు. జాతీయ అత్యవసర పరిస్థితిని (ప్రకరణ 352) విధించాలంటే విదేశీ దాడి, యుద్ధం వంటి బాహ్య కారణాలు, సాయుధ తిరుగుబాటు వంటి అంతర్గత కారణాల రీత్యా మాత్రమే వీలవుతుంది. క్యాబినెట్, 'లిఖిత పూర్వక' అనే పదాలను ప్రకరణ 352(3) లో చేర్చి ప్రధాని అధ్యక్షతన గల 'క్యాబినెట్' స్థాయి మంత్రుల 'లిఖిత పూర్వక' సలహా మేరకు మాత్రమే రాష్ట్రపతి జాతీయ అత్యవసర పరిస్థితిని ప్రకటిస్తారని సూచిస్తూ జాతీయ అత్యవసర పరిస్థితి విధింపు విధానాన్ని కొంత క్లిష్టతరం చేసారు.

అత్యవసర పరిస్థితి ప్రకటించిన తేదీ నుండి నెల రోజుల లోపు అత్యవసర పరిస్థితి ప్రకటనను ప్రత్యేక మెజారిటీతో పార్లమెంట్ ఆమోదించాలి. ఈలోగా రాజ్యసభ అత్యవసర పరిస్థితి ప్రకటనను ఆమోదించాలి.

అత్యవసర పరిస్థితి రద్దును సరళతరం చేశారు. 44వ రాజ్యాంగ సవరణ ద్వారా జాతీయ అత్యవసర పరిస్థితి రద్దుకు సంబంధించిన తీర్మానాన్ని కేవలం సాధారణ మెజారిటీతో ఆమోదించినా సరిపోతుందని లోక్‌సభ సమావేశంలో లేకుంటే లోక్‌సభలోని మొత్తం సభ్యుల్లో 1/10వ వంతు మంది సభ్యులు లోక్‌సభ ప్రత్యేక సమావేశం కోసం స్పీకర్ లేదా రాష్ట్రపతి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాల్సి ఉంటుందని 44వ రాజ్యాంగ సవరణ పేర్కొంది.

**'షా' కమిషన్**

1975 నుండి 1977 మధ్య కాలంలో కొనసాగిన జాతీయ అత్యవసర పరిస్థితి కాలంలో సంభవించిన అధికార దుర్వినియోగం, ప్రాథమిక హక్కుల ఉల్లంఘన వంటి అనేక ఆరోపణలపై నిజ నిర్ధారణకు జనతా ప్రభుత్వం 1977లో సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జయంతి లాల్ ఛోటా లాల్‌షా నేతృత్వంలో 'షా కమిషన్'ను ఏర్పాటు చేసింది. ఈ కమిషన్ 1978లో సమర్పించిన నివేదికలో పేర్కొన్న సంఘటనలపై విచారణ జరిపేందుకు జనతా ప్రభుత్వం ప్రత్యేక కోర్టులను కూడా ఏర్పాటు చేసింది. జనతా ప్రభుత్వం 1979లో కూలిపోయింది. 1980లో అధికారంలోకి వచ్చిన ఇందిరా గాంధీ ప్రభుత్వం 'షా కమిషన్' నివేదికను ఉపసంహరించటం, సుప్రీంకోర్టు కూడా ప్రత్యేక కోర్టులు చెల్లవని తీర్పు నివ్వడంతో ఈ అంశానికి తెరపడింది.

భారత ప్రధానులలో అత్యంత శక్తివంతురాలిగా పరిగణించబడిన ఇందిరాగాంధీ పాలనలో 1975 ఎమర్జెన్సీ మాత్రం మాయని మచ్చలా మిగిలిపోయింది.



**- డా॥ వి. సతీష్**

**అత్యవసర పరిస్థితి - నిబంధనలు**

రాజ్యాంగంలోని18వ భాగంలో 352 నుండి 360 వరకు గల నిబంధనలు అత్యవసర పరిస్థితులకు సంబంధించినవి.


ఇవి 3 రకాలు ః

1) జాతీయ అత్యవసర పరిస్థితి (352 నిబంధన)
2) రాజ్యాంగ అత్యవసర పరిస్థితి (356 నిబంధన)
3) ఆర్థిక అత్యవసర పరిస్థితి (360 నిబంధన)

**అత్యవసర పరిస్థితి - రాజ్యాంగ సవరణలు**

- 38వ రాజ్యాంగ సవరణ ప్రకారం రాష్ట్రపతి, గవర్నర్‌లు జారీ చేసిన ఆర్డినెన్స్‌లు కోర్టుల అధికార పరిధిలోకి రావు. రాష్ట్రపతి విధించిన అత్యవసర పరిస్థితిని కోర్టుల అధికార పరిధి నుండి తప్పించారు.
- 39వ రాజ్యాంగ సవరణ ప్రకారం రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి మరియు లోక్‌సభ స్పీకర్ ఎన్నికలకు సంబంధించిన అంశాలు న్యాయసమీక్ష పరిధి కిందకు రావు.
- 42వ రాజ్యాంగ సవరణ ప్రకారం రాజ్యాంగ సవరణను న్యాయ స్తానాలు ప్రశ్నించ కూడదు, దేశంలోని ఏ ప్రాంతంలోనైనా కేంద్ర దళాలు మోహరించవచ్చు. ప్రాథమిక హక్కులపై ఆదేశ సూత్రాలకు ఆధిక్యత.
- 44వ రాజ్యాంగ సవరణ ద్వారా ప్రకరణ 352లోని అంతర్గత కల్లోలం అనే పదాన్ని తొలగించి సాయుధ తిరుగుబాటు అనే పదాన్ని చేర్చారు.

# AP/TG TET, DSC స్పెషల్ బయాలజీ




**బయాలజీ కంటెంట్**

**1. క్షీరదాల మెదడులోని ఏ ప్రాంతం కండరాల యొక్క సమన్వయాన్ని నియంత్రిస్తుంది?**
1. మస్తిష్కం
2. అను మస్తిష్కం
3. కార్పస్ కెల్లోసమ్
4. మజ్జాముఖం

**2. లోపలి నుండి వెలుపలికు మెనింజెస్ పొరల సరైన క్రమాన్ని గుర్తించండి?**
1. పరశిక-లౌతికళ-మృద్వి
2. మృద్వి-లౌతికళ-పరశిక
3. లౌతికళ-పరశిక-మృద్వి
4. మృద్వి-పరశిక-లౌతికళ

**3. అమోనియా యూరియాగా మారడానికి కార్బన్ డయాక్సైడ్ తో ఎక్కడ కలుస్తుంది?**
1. మూత్రపిండం 2. నెఫ్రాన్
3. కాలేయం 4. వృక్కశ్రేణి

**4. గుండెలో డబ్ అనేశబ్దం ఏ కవాటాలు మూసుకున్నప్పుడు వస్తుంది?**
1. త్రిపత్ర కవాటం
2. మిట్రాల్కవాటం
3. అర్థ చంద్రకార కవాటం
4. త్రిపత్ర మరియు ద్విపత్ర కవాటాలు

**5. మానవునిలో పుపుససిరలు మరియు హృదయ సిరల సంఖ్య వరుసగా?**
1. 2 మరియు4 2. 4 మరియు2
3. 2 మరియు2 4. 4 మరియు4

6. రక్తం వేటి ద్వారా ప్రవహించేటప్పుడు RBC లో గరిష్టంగా క్లోరైడ్ ఉంటుంది?
1. పుపుస సిర
2. పుపుస ధమని
3. కరోనరి ధమని
4. వృక్క ధమని


**7. మానవుల రక్త వర్గాలకు సంబంధించి బహుళ యుగ్మావికల్పకాల వలన ఎన్ని జన్యు రూపాలు ఏర్పడతాయి?**
1. మూడు 2. నాలుగు
3. ఐదు 4. ఆరు

**8. ఒక భార్య మరియు భర్త ఇరువురు AB గ్రూపు అయిన యెడల వారి మొదటి సంతతి AB గ్రూపు సంభావ్యత ఎంత?**
1. 100% 2. 50%
3. 25% 4. 0%

**9. మానవులలో చిన్నకండె ఆకారంలో బార్ దేహాలు కల రక్త కణాలు?**
1. న్యూట్రోఫిల్స్ 2. బెసోఫిల్స్
3. ఇసినోఫిల్స్ 4. మోనోసైట్స్

**10. మగ తేనెటీగలలో శుక్రకణాలు ఏర్పడటానికి జరిగే కణవిభజన?**
1. సమ విభజన
2. క్షయకరణ విభజన
3. అసమ విభజన
4. సమ లేక క్షయకరణ విభజన

**11. DNA ఫింగర్ ప్రింటింగ్ ప్రక్రియను క్రింది వానిలో వినియోగిస్తారు?**




1. మానవ శాస్త్ర అధ్యయనం
2. ఫోరెన్సిక్స్ విశ్లేషణ
3. వన్యప్రాణి సంరక్షణ
4. పైవన్నీ

**12. ఋతుచక్రంలో జరుగు చక్రీయ మార్పులు గర్భాశయం లోని ఈ పొరకు పరిమితం?**
1. పరి ఉపకళ
2. అంతర ఉపకళ
3. ఎపిమెట్రియామ్
4. కండర ఉపకళ

**13. శుక్రకణం యొక్క ఏ భాగంలో కేంద్రకం ఉండును?**
1. తల 2. మెడ
3. మధ్య తునక 4. తోక

**14. మానవునిలో కశేరునాడుల సంఖ్య?**
1. 20 జతలు 2. 30 జతలు
3. 31 జతలు 4. 37 జతలు

**15. చర్మవ్యాధులు, జ్ఞాపకశక్తి లోపించడం, చర్మం పైన పొట్టు రావడం ఈ విటమిన్ లోపంగా పరిగణించవచ్చు?**
1. బయోటిన్ 2. పైరిడాక్సిన్
3. నియాసిన్ 4. రైబో ఫ్లావిన్

**16. శరీర నిర్మాణానికి మరియు పెరుగుదలలో అధిక మోతాదులో ఉపయోగపడేవి?**
1. స్థూల పోషకాలు
2. సూక్ష్మ పోషకాలు
3. స్థూల మరియు సూక్ష్మ పోషకాలు
4. మాంసకృత్తులు

**17. ఏక వార్షికాలకు ఉదాహరణ?**
1. వరి, గోధుమ
2. క్యారెట్, బీట్రూట్
3. సపోటా, జామ
4. మామిడి, దానిమ్మ

**18. ఈక్రిందివాటిలోదంతసంబంధవ్యాధులు?**
1. ఫ్లోరోసిస్
2. పయోరియా
3. జింజివాటిస్
4. పైవన్నీ

**19. హృదయ స్పందనకు పట్టే సమయం?**
1. 0.8 sec 2. 0.11 sec
3. 0.27 sec 4. 0.35 sec

**20. తెల్ల రక్త కణాలలో అత్యంత పెద్ద కణాలు?**
1. మోనోసైట్స్
2. లింఫోసైట్స్
3. న్యూట్రోఫిల్స్
4. బేసోఫిల్స్

**21. అమ్మోనియాను విసర్జించే జీవులకు ఉదాహరణ?**
1. చేపలు 2. పీత
3. కప్పలార్వా 4.పైవన్నీ.

**22. చర్మ శ్వాసక్రియ జరిపే జీవులు?**
1. వానపాము 2. జలగ
3. కప్ప 4. పైవన్నీ

**23. భారతదేశంలో ఎన్ని రకాలు తేనెటీగ జాతులు కలవు?**
1. 3 2. 4
3. 5 4.6

**24.అంతరిక్ష పర్యాటకులు ఆక్సిజన్ కొరకు తమ వెంట తీసుకుని వెళ్లే శైవలం?**
1. క్లోరెలా 2. మైక్రోసిన్
3. క్లామిడోమోనోస్ 4. స్పైరో గైరా

**25. కేంద్రక పూర్వ జీవులకు ఉదాహరణ?**
1. బ్యాక్టీరియా, నీలి ఆకుపచ్చ శైవలాలు
2. శిలీంద్రాలు, జంతువులు
3. వృక్షాలు, శైవలాలు
4. ఏదికాదు

**జవాబులు :**

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1)2 | 2)2 | 3)3 | 4)3 | 5)4 | 6)2 |
| 7)4 | 8)2 | 9)1 | 10)1 | 11)4 | 12)2 |
| 13)1 | 14)3 | 15)3 | 16)1 | 17)1 | 18)4 |
| 19)1 | 20)1 | 21)4 | 22)4 | | |
| 23)4 | 24)1 | 25)1 | | | |



**యన్.జగదీష్,**
**ఫ్యాకల్టీ, S.V.అకాడమీ,**
**తిరుపతి.**

# APPSC Dy EO GENERAL STUDIES

## PREVIOUS PAPERS

(గత వారం తరువాయి...)

**68.కింది వాటిలో సుస్థిరాభివృద్ధికి కీలక సూత్రం ఏది?**
1. ఒక నిర్దిష్ట పరిశ్రమ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇవ్వడం
2. పరిమితులు లేకుండా సహజ వనరులను దోపిడీ చేయడం
3. భవిష్యత్ తరాల వారి స్వంత అవసరాలను తీర్చుకునే సామర్థ్యాన్ని రాజీ పడకుండా ప్రస్తుత అవసరాలను తీర్చడం
4. స్వల్పకాలిక ఆర్థిక వృద్ధిని పెంచడం.

**69. జాతుల విలుప్తత వంటి పర్యావరణ సంక్షోభాలకు దారితీసే అటవీ నిర్మూలన మరియు ఆవాసాల నష్టం యొక్క ప్రాథమిక కారణం ఏది?**
1. స్థిరమైన లాగింగ్ పద్ధతులు
2. వ్యవసాయ విస్తరణ మరియు పట్టణ అభివృద్ధి
3. రక్షిత సహజ ప్రాంతాల విస్తరణ
4. చెక్క ఉత్పత్తులకు డిమాండ్ తగ్గింది.

**70. సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు :**
ఎ. SDG7
బి. SDG12



సి. SDG15
డి. SDG13

వివరణలు :
1. సరసమైన నమ్మదగిన, స్థిరమైన మరియు ఆధునిక శక్తిని అందించడం
2. సుస్థిర వ్యవసాయం, బాధ్యతాయుతమైన వినియోగం మరియు ఉత్పత్తిని ప్రోత్సహించడం
3. వాతావరణ మార్పు మరియు దాని ప్రభావాలను ఎదుర్కోవడానికి తక్షణ చర్య తీసుకోవడం
4. భూ గ్రహంపై జీవనం
1. ఎ-2, బి-1, సి-4, డి-3
2. ఎ-1, బి-2, సి-4, డి-3
3. ఎ-1, బి-2, సి-3, డి-4
4. ఎ-4, బి-2, సి-1, డి-3

**71.క్రింది 1 మరియు 2 నిలువు వరుసలను జతపరిచి ఇచ్చిన ఎంపికల నుండి సరైన సమాధానాన్ని ఎంచుకోండి.**

| వరుస 1 (ఢిల్లీ సుల్తాన్) | వరుస 2 (పాలనా కాలం) |
|---|---|
| ఎ. జలాలుద్దీన్ ఖిల్జీ | 1. 1451-1489 |
| బి. మహమ్మద్ తుగ్లక్ | 2. 1414-1421 |
| సి. ఖిజర్ ఖాన్ | 3. 1324-1351 |
| డి. బహ్లుల్ లోడి | 4. 1290-1296 |

1. ఎ-1, బి-2, సి-3, డి-4
2. ఎ-2, బి-1, సి-4, డి-3
3. ఎ-4, బి-3, సి-1, డి-2
4. ఎ-4, బి-3, సి-2, డి-1

**72. సామాజిక ఆర్థిక సవాలును సంబంధిత SDG తో జత చేయుము**
సామాజిక సవాళ్లు
ఎ. లింగ అసమానత
బి. యువత నిరుద్యోగం
సి. సరిపోని ఆరోగ్య సంరక్షణ
డి. ఆహార అభద్రత
1. లక్ష్యం 2 - శూన్య ఆకలి
2. లక్ష్యం 3 - మంచి ఆరోగ్యం శ్రేయస్సు
3. లక్ష్యం 5 -లింగ సమానత్వం
4. లక్ష్యం 8 - మంచి పని,ఆర్థిక వృద్ధి
1. ఎ-2, బి-4, సి-3, డి-1
2. ఎ-4, బి-3, సి-2, డి-1
3. ఎ-3, బి-4, సి-2, డి-1
4. ఎ-1, బి-4, సి-2, డి-3

**జవాబులు :**
68)3, 69)2, 70)2 71)4, 72)3

# APPSC TGPSC జనరల్ స్టడీస్ PREVIOUS PAPERS

(గత వారం తరువాయి...)

**63. ప్రధానమంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ్ యోజన (పిఎమ్-ఎజెఎవై) గురించిన ఈ క్రింది లక్ష్యాలలో ఏవి సరైనవి?**

ఎ. షెడ్యూల్డ్ కులాల ప్రజలు అధికంగా ఉన్న గ్రామాలలో తగిన మౌలిక సదుపాయాలు మరియు అవసరమైన సేవలను నిర్ధారించడం ద్వారా సామాజిక-ఆర్థిక అభివృద్ధి సూచికలను మెరుగుపరచడం.

బి. అక్షరాస్యతను పెంపొందించడం మరియు నివాస సౌకర్యాలతో కూడిన పాఠశాల మరియు ఉన్నత విద్యాసంస్థలలో షెడ్యూల్డ్ కులాల విద్యార్థుల నమోదును ప్రోత్సహించడం.

సి. నైపుణ్యాభివృద్ధి ద్వారా అదనపు ఉపాధి అవకాశాలను సృష్టించడం ద్వారా షెడ్యూల్డ్ కుల కమ్యూనిటీల పేదరికాన్ని తగ్గించడం.

డి. మూడు కేంద్రప్రాయోజిత పథకాలు - ప్రధానమంత్రి అభ్యుదయ గ్రామ యోజన (పిఎమ్ఎజివై) మరియు బాబు జగ్జీవన్‌రామ్ ఛాత్రావాస్ యోజన (బిజెఆర్‌సివై) మరియు అటల్ వాయో అభ్యుదయ యోజన (ఎవివైఎవై) విలీనం చేసి ఈ పథకాన్ని ప్రారంభించారు.

సరైన సమాధానం ఎంచుకొనుము

1. ఎ,బి మరియు సి మాత్రమే
2. ఎ మరియు బి మాత్రమే
3. ఎ మరియు డి మాత్రమే
4. ఎ, బి, సి మరియు డి

**64. క్రింది వాక్యాలను పరిగణించుము**

ధృవీకరణ(ఎ): ప్రజాస్వామ్య వికేంద్రీకరణ అణగారిన మరియు అట్టడుగున ఉన్న సామాజిక వర్గాలకు వారి సామూహిక బేరసారాలకు మరియు స్థానిక పాలన మరియు అభివృద్ధి ప్రక్రియలో వారికి తగిన వాటాను పొందటానికి అవకాశం అందిస్తుంది.

కారణం(ఆర్): వికేంద్రీకరణ మరియు ప్రజాస్వామ్యీకరణ ప్రక్రియ షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డు తెగలు మరియు మహిళలు వంటి అత్యంత మినహాయించబడిన సామాజిక సమూహాల ప్రయోజనాలను పరిరక్షించడానికి సహాయపడుతుంది.

సరైన సమాధానం ఎంచుకొనుము :

1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
3. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఆర్)అనేది (ఏ)కు సరియైన వివరణ కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**65. క్రింది ఆరోగ్య మిషన్‌లను వాటిని ప్రారంభించిన సంవత్సరంతో జతపరుచుము**

| ఆరోగ్య మిషన్ పేరు | ప్రారంభించిన సంవత్సరం |
|---|---|
| ఎ. జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ | 1. 2018 |
| బి. జాతీయ ఆయుష్ మిషన్ | 2. 2008 |
| సి. నేషనల్ మిషన్ ఆన్ మెడిసినల్ ప్లాంట్స్ | 3. 2005 |
| డి. నేషనల్ హెల్త్ ప్రొటెక్షన్ మిషన్ | 4. 2014 |

సరైన సమాధానం ఎంచుకొనుము

1. ఎ-2, బి-1, సి-4, డి-3
2. ఎ-3, బి-4, సి-1, డి-2
3. ఎ-3, బి-4, సి-2, డి-1
4. ఎ-4, బి-2, సి-3, డి-1

**66. కింది చట్టాలను వాటి సంవత్సరాలతో జతపర్చుము**

| చట్టం | సంవత్సరం |
|---|---|
| ఎ. యస్‌సి మరియు యస్‌టి లపై దురాగతాల (అట్రాసిటి) నిరోదక చట్టం | 1. 2016 |
| బి. నేషనల్ కమిషన్ ఫర్ సఫాయి కర్మచారి చట్టం | 2. 1986 |
| సి. బాలకార్మిక (నియంత్రణ నిషేదం) చట్టం | 3. 1993 |
| డి. వికలాంగుల హక్కుల చట్టం | 4. 1989 |

సరైన సమాధానం ఎంచుకొనుము :

1. ఎ-2, బి-1, సి-3, డి-4
2. ఎ-1, బి-2, సి-4, డి-3
3. ఎ-4, బి-3, సి-2, డి-1
4. ఎ-3, బి-4, సి-1, డి-2


**67. క్రింది వాటిలో ఏ అధికరణం భారత రాజ్యాంగంలోని షెడ్యూల్డ్ కులాల ఆర్థిక రక్షణలకు సంబంధించినది కాదు?**

1. అధికరణం 46
2. అధికరణం 28
3. అధికరణం 34
4 అధికరణం 24

**68. అధికరణం 15 గురించి క్రిందివాటిలో ఏ వాక్యం / వాక్యాలు సరైనది/సరైనవి?**

ఎ. ప్రభుత్వం పౌరుల పట్ల మత, వర్ణ, కుల, లింగ, పుట్టిన ప్రదేశాల లేదా వాటిలో దేని ఆధారంగానైనా ఎలాంటి వివక్ష చూపరాదు.

బి. ప్రభుత్వం స్త్రీలకు మరియు పిల్లలకు ప్రత్యేక వసతులు కల్పించడాన్ని ఈ అధికరణం నిరోధించదు.




## TGPSC Group-I GENERAL STUDIES (Prelims)

సి. చట్టం ముందు సమానత్వం.

సరైన సమాధానం ఎంచుకొనుము

1. ఎ మరియు సి మాత్రమే
2. ఎ మరియు బి మాత్రమే
3. బి మాత్రమే
4. ఎ,బి మరియు సి

**69. ఏ మంత్రిత్వశాఖ ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల కోసం గరిమ గృహ ఆశ్రయ గృహాలను ప్రారంభించింది?**

1. స్త్రీ మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ
2. ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ
3. సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ
4. గృహ మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ

**70. ఈ క్రింది పథకాలలో ఏది రసాయన రహిత సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి ఉద్దేశించబడినది?**

1. వ్యవసాయ యాంత్రీకరణ పథకం
2. భారతీయ ప్రాకృతిక్ కృషి పద్ధతి
3. వికసిత్ కిసాన్ భారత్ పథకం 2.0
4. వ్యవసాయదారుల ఉత్పత్తిదారుల సంస్థ పథకం

**71. తెలంగాణ ప్రభుత్వ ఆర్థిక మరియు గణాంక డైరెక్టరేట్ ప్రచురించిన తెలంగాణ ఆర్థిక వ్యవస్థ తాత్కాలిక అంచనాలు -2023 ప్రకారం తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు?**

ఎ. 2022-23 లో తెలంగాణ స్థూల రాష్ట్ర దేశీయోత్పత్తి (జిఎస్‌డిపి) ప్రస్తుత ధరలలో 13 లక్షల కోట్ల రూపాయల కంటే ఎక్కువగా ఉంది.

బి. 2022-23లో తెలంగాణ యొక్క పారిశ్రామిక రంగం 13% వృద్ధి రేటును సాధించింది.

సరైన సమాధానం ఎంచుకొనుము :

1. బి మాత్రమే
2. ఎ మాత్రమే
3. ఎ మరియు బి రెండూ కాదు
4. ఎ మరియు బి రెండూ

**72. మధ్యంతర కేంద్ర బడ్జెట్ 2024-25కి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు?**

ఎ. కేంద్ర బడ్జెట్ మొత్తం వ్యయంలో లింగ బడ్జెట్ వాటా 6% కంటే ఎక్కువగా ఉంది.

బి. అంచనా వేయబడిన ద్రవ్యలోటు స్థూల దేశీయోత్పత్తిలో 5% కంటే ఎక్కువగా ఉంది.

సి. అంచనా వేయబడిన పన్ను రాబడి 25 లక్షల కోట్ల రూపాయల కంటే తక్కువగా ఉంది.

డి. 2023-24 బడ్జెట్ అంచనాలతో పోల్చినప్పుడు, 2024-25 బడ్జెట్‌లో లింగ బడ్జెట్ కేటాయింపు 20% ఎక్కువగా ఉంది.

సరైన సమాధానం ఎంచుకొనుము :

1. బి మరియు సి మాత్రమే
2. ఎ మరియు బి మాత్రమే
3. ఎ,బి మరియు డి మాత్రమే
4. సి మరియు డి మాత్రమే

**73. భారతదేశ పంచవర్ష ప్రణాళికలకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏవి ఒప్పు?**

ఎ. పేదరిక నిర్మూలన అనేది ఐదవ పంచవర్ష ప్రణాళిక యొక్క ప్రధాన ఉద్దేశాలలో ఒకటి.

బి. స్థిరత్వంతో కూడిన వృద్ధిని సాధించడం నాల్గవ పంచవర్ష ప్రణాళిక యొక్క ఉద్దేశాలలో ఒకటి.

సి. ఏడవ పంచవర్ష ప్రణాళిక ఆహారం, ఉపాధి మరియు ఉత్పాదకతపై దృష్టి సారించింది.

డి. సమ్మిళిత వృద్ధి (ఇంక్లూజివ్ గ్రోత్) ని సాధించడం తొమ్మిదవ ప్రణాళిక యొక్క ప్రధాన ఉద్దేశ్యం.

సరైన సమాధానం ఎంచుకొనుము.

1. ఎ,బి మరియు సి మాత్రమే
2. బి, సి మరియు డి మాత్రమే
3. ఎ,బి,సి మరియు డి
4. ఎ మరియు డి మాత్రమే

**74. సుస్థిరాభివృద్ధి లక్ష్యం 2 యొక్క సాధించిన పురోగతికి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది/ఏవి ఒప్పు?**

ఎ. 2030 నాటికి ప్రపంచం శూన్య లేదా సున్నా ఆకలి లక్ష్యాన్ని సాధించే పరిస్థితిలో లేదు.

బి. వివిధ రకాలుగా ఉన్న పోషకాహారలోపం యొక్క భారం ఒక సవాలుగా ఉంది.

సరైన సమాధానం ఎంచుకొనుము.

1. బి మాత్రమే
2. ఎ మాత్రమే
3. ఎ మరియు బి రెండూ కాదు
4. ఎ మరియు బి రెండూ

**75. గృహ వినియోగ వ్యయ సర్వే 2022-23 ప్రకారం, క్రింది వ్యాఖ్యలలో ఏవి సరైనవి?**

ఎ. చత్తీస్‌ఘట్ యొక్క గ్రామీణ మరియు పట్టణ ప్రాంత నెలసరి తలసరి వ్యయం అతి తక్కువగా ఉంది.

బి. మేఘాలయాలో గ్రామీణ పట్టణ ప్రాంతాల మధ్య సగటు నెలసరి తలసరి వ్యయంలో తేడా అతి తక్కువగా ఉంది.

సి. సిక్కిం యొక్క గ్రామీణ మరియు పట్టణ నెలసరి తలసరి వ్యయం అతి ఎక్కువగా ఉంది.

డి. చండీఘడ్ యొక్క నెలసరి తలసరి వ్యయం పట్టణ ప్రాంతాలలో అతి తక్కువగా ఉంది.

సరైన సమాధానం ఎంచుకొనుము

1. బి మరియు సి మాత్రమే
2. ఎ మరియు బి మాత్రమే
3. బి మరియు డి మాత్రమే
4. ఎ మరియు సి మాత్రమే

**76. తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖ్య చిత్రం 2023 ప్రకారం, తెలంగాణలోని జిల్లాలు మరియు వాటి యొక్క ప్రస్తుత ధరలలో స్థూల జిల్లా దేశీయోత్పత్తి (మొదటి సవరించిన అంచనా) 2021-22కి సంబంధించిన క్రింది జతలలో ఏవి ఒప్పుగా జతపరచబడినాయి?**

| జిల్లా పేరు | స్థూల జిల్లా దేశీయోత్పత్తి (రూ. లక్షల కోట్లు సుమారుగా) |
|---|---|
| ఎ. హైదరాబాద్ | రూ. 1.86 |
| బి. రంగారెడ్డి | రూ. 2.20 |
| సి. మేడ్చల్ - మల్గాజ్‌గిరి | రూ. 1.20 |
| డి. ఆదిలాబాద్ | రూ. 1.05 |

సరైన సమాధానం ఎంచుకొనుము

1. సి మరియు డి మాత్రమే
2. ఎ,బి మరియు డి మాత్రమే
3. ఎ మాత్రమే
4. బి మరియు సి మాత్రమే

**77. జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే-5 ప్రకారం 2019-21 మధ్య మొత్తం జనాభాలో బహుముఖ పేదరిక శాతం ఆధారంగా క్రింది రాష్ట్రాలను అవరోహణ క్రమంలో అమర్చుము.**

ఎ. మేఘాలయ
బి. ఉత్తరప్రదేశ్
సి. ఝార్కండ్
డి. బీహార్

**78. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 10 ఫెబ్రవరి 2024 నాడు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తెలంగాణ రాష్ట్ర ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ప్రకారం అంచనా వేయబడిన మొత్తం వ్యయం సుమారుగా**

1. 2.40 లక్షల కోట్లు
2. రూ. 2.95 లక్షల కోట్లు
3. 2.39 లక్షల కోట్లు
4. 2.76 లక్షల కోట్లు

**79. తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం 2023లో అందజేసిన దత్తాంశం ప్రకారం 2022-23 లో తెలంగాణ రాష్ట్ర ద్వితీయ రంగం యొక్క స్థూల రాష్ట్ర విలువ మదింపు (ప్రస్తుత ధరలలో మరియు తాత్కాలిక ముందస్తు అంచనాలు) లో నిర్మాణ రంగం (ద్వితీయ రంగంలో ఒక ఉపరంగం) యొక్క వాటా సుమారుగా**

1. 14%
2. 27%
3. 23%
4. 19%

**జవాబులు :**

| | | | |
|---|---|---|---|
| 63)1 | 64)1 | 65)3 | 66)3 |
| 67)3 | 68)2 | 69)3 | 70)3 |
| 71)3 | 72)3 | 73)1 | 74)4 |
| 75)4 | 76)2 | 77)4 | 78)4 |
| 79)4 | | | |

# డియస్సీ టెట్ ప్రత్యేకం

# జాగ్రఫీ



### ఆఫ్రికా

- ఖండాలలో 2వ పెద్ద ఖండం.
- అత్యధిక దేశాలు కలిగిన ఖండం (55 దేశాలు)
- అతి పెద్ద ఎడారి కలిగిన ఖండం (సహారా) - 14 దేశాల్లో విస్తరించి ఉంది.
- పొడవైన నది కలిగిన ఖండం ( నైలునది)
- అత్యధికంగా బంగారం, వజ్రం నిలువలు కలిగన ఖండం.
- 3 ప్రధాన రేఖలు (భూమధ్య, కర్కట, మకర) ప్రయాణించు ఖండం.
- ఈ ఖండాన్ని చీకటి ఖండంగా పిలుస్తారు.
- తొలి మానవుడు జన్మించిన ఖండం.
- ఈ ఖండంలో ఉండే ఎత్తైన శిఖరం కిలిమంజారో

**సరిహద్దులు :**

- ఉత్తరం - మధ్యదరా సముద్రం
- దక్షిణం - అంటార్కిటికా / దక్షిణ మహా సముద్రం
- తూర్పు - హిందూ మహా సముద్రం, ఎర్రసముద్రం
- పశ్చిమం - అట్లాంటిక్ మహా సముద్రం
- పర్వతాలు - ఈ ఖండానికి ఉత్తరంగా, వాయువ్యదిశలో విస్తరించిన పర్వతాలు - అట్లాస్ పర్వతాలు (నవీన ముడత పర్వతాలు)
- ఈ ఖండానికి దక్షిణంగా ఆగ్నేయ దిశలో గల పర్వతాలు - డ్రాకెన్స్ బర్గ్ (ఖండ పర్వతాలు)
- ఎడారులు : ప్రపంచంలో ఉండే అతి పెద్ద ఉష్ణమండల ఎడారి-సహారా
- ఈ ఖండానికి దక్షిణంగా నైఋతి దిశలో విస్తరించిన ఎడారి - కలహారి
- కలహారి ఎడారి : అంగోలా, నమీబియా, బోట్స్వానా, దక్షణాఫ్రికా దేశాలలో విస్తరించి ఉంది.

**సరస్సులు :**

- విక్టోరియా : ప్రపంచంలో ఉండే అత్యంత పరిశుద్ధమైన సరస్సు.
- విక్టోరియా సరస్సు టాంజానియా దేశంలో భూమధ్యరేఖ వద్ద ఉంది.
- ఈ ఖండంలోని మంచినీటి సరస్సులు : న్యాసా, ట్యాంగానికా
- ఈ ఖండంలోని ఉప్పునీటి సరస్సులు : టచాద్ (సహారా), గామి (కలహారి)

**నదులు :**

**నైలు నది :** ప్రపంచంలోనే పొడవైన నది 6,250 కి.మీ.

- ఇది విక్టోరియా సరస్సు వద్ద జన్మించి ఉగాండా, దక్షిణ సూడాన్, సూడాన్, ఈజిప్టు దేశాల గుండా ప్రవహిస్తూ మధ్యదరా సముద్రంలో కలుస్తుంది.
- ఈ నది సహారా ఎడారి గుండా ప్రవహిస్తుంది.
- నైలునదిని ఈజిప్టు వరప్రసాదం గా పిలుస్తారు.
- ఈజిప్టు దేశంలోని రాజుల సమాధులను పిరమిడ్లు
- ప్రపంచ ప్రసిద్ధి చెందిన పిరమిడ్ గిజా.

**నైజర్ నది :** ఇది గినియా పర్వతాలలో జన్మించి గినియా, నైజర్, నైజీరియా దేశాల గుండా ప్రవహిస్తూ అట్లాంటిక్ మహాసముద్రంలో కలుస్తుంది.

**జాంబేజి నది :** ఇది అంగోలా పర్వతాలలో జన్మించి, అంగోలా, జాంబియా, జింబాబ్వే, మొజాంబిక్ దేశాల గుండా ప్రవహిస్తూ హిందూ మహా సముద్రంలో కలుస్తుంది.

- జాంబేజీ నది జాంబియా, జింబాబ్వే దేశాల రాజకీయ సరిహద్దుగా ఉంది.
- విక్టోరియా జలపాతం (అతి వెడల్పయిన జలపాతం ప్రపంచంలోనే)

**కాంగో / జైరి నది :** ఇది కాంగో దేశంలో జన్మించి భూమధ్యరేఖను రెండుసార్లు దాటి అట్లాంటిక్ మహాసముద్రంలో కలుస్తుంది.

**వోల్టా నది :** ఇది గినియా పర్వతాలలో జన్మించి దక్షిణంగా ప్రవహిస్తూ అట్లాంటిక్ మహాసముద్రంలో కలుస్తుంది.

**శీతోష్ణస్థితి :** ఈ ఖండంలో 2 రకాల శీతోష్ణస్థితులు కలవు.

1) ఉష్ణమండల శీతోష్ణస్థితి
2) సమశీతోష్ణస్థితి

**వర్షపాతం :** భూమధ్యరేఖకు ఇరువైపులా అధిక వర్షపాతం కురుస్తుంది.

- అధిక స్థాయి వర్షపాతానికి ఇరువైపులా మధ్యస్థాయి వర్షపాతం కురుస్తుంది.
- మధ్యస్థాయి వర్షపాతానికి ఇరువైపులా అల్పస్థాయి వర్షపాతం కురుస్తుంది.

**అడవులు :** భూమధ్యరేఖకు ఇరువైపులా సతతహరిత అరణ్యాలు/భూమధ్యరేఖా అరణ్యాలు విస్తరించి ఉన్నాయి. ఈ అరణ్యాలను స్థానికంగా పెర్వాలు గా పిలుస్తారు.

- భూమధ్యరేఖ అడవులకు ఇరువైపులా ఆకురాల్చు అడవులు, విశాల పత్ర అడవులు, గడ్డిభూములు విస్తరించి ఉన్నాయి.
- ఈ ప్రాంతంలో పెరిగే గడ్డిభూములనే సవన్నాలు అంటారు.
- ఈ సవన్నా గడ్డిభూములను ఉష్ణమండల గడ్డి భూములుగా పిలుస్తారు.
- ఈ ప్రాంతంలో 3-4 మీ. ఎత్తుగా గడ్డి పెరుగుతుంది. వీటిని ఏనుగు గడ్డిభూములుగా పిలుస్తారు.




## ఆఫ్రికా ఖండం

- అల్పస్థాయి వర్షపాతం కురిసే ప్రాంతాలలో ఎడారి వృక్షజాలం, మెత్తని గడ్డి భూములు, పర్వత అరణ్యాలు కలవు.
- ఈ ఖండంలో విస్తరించిన సమశీతోష్ణగడ్డిభూములను వెల్డులుగా పిలుస్తారు.

| **ఖండం** | | **గడ్డి భూములు** |
|---|---|---|
| ఆసియా | - | స్టెప్పీలు |
| ఉత్తర అమెరికా | - | ప్రయరీలు |
| దక్షిణ అమెరికా | - | పంపాలు |
| ఆస్ట్రేలియా | - | డౌనులు |
| ఆఫ్రికా | - | వెల్డులు |

- ఈ ఖండంలో ఉండే రెండు స్వతంత్ర దేశాలు - లైబీరియా, ఇథియోపియా
- వలస దేశాలు : బ్రిటన్ - సూడాన్, నైజీరియా, దక్షిణ ఆఫ్రికా
  ఇటలీ - సొమాలియా, లిబియా
  ఫ్రాన్స్ - మడగాస్కర్, లెబనాన్, అల్జీరియా
  బెల్జియం - కాంగో
- 16వ శతాబ్దంలో బానిస వర్తక వ్యాపారం ప్రారంభమైనది (ఐరోపా వారు)
- 16,17 శతాబ్దాలలో బానిసవర్తక వ్యాపారం అధికంగా కొనసాగింది.
- 19వ శతాబ్దంలో బానిస వర్తక వ్యాపారం ముగిసింది.
- 1860సం.లో అమెరికాలో స్థిరపడిన బానిసలను అమెరికా ప్రభుత్వ స్వేచ్ఛాయుత పౌరులుగా అవకాశం ఇచ్చింది.
- వ్యవసాయం : ఈ ఖండంలో నివసించే ప్రజల వృత్తి వేట, పశుపోషణ, వ్యవసాయం.
- భూమధ్యరేఖకు ఇరువైపులా నివసించే ప్రజల ప్రధానవృత్తి వేట.
- గడ్డిభూములలో నివసించే ప్రజల ప్రధానవృత్తి పశు పోషణ.
- నదీతీర ప్రాంతాలకి, సముద్రతీర ప్రాంతాలలో నివసించే ప్రజల ప్రధానవృత్తి వ్యవసాయం.
- ప్రపంచంలో అత్యధిక బంగారం నిల్వలు కల్గిన ప్రాంతం విట్ వాటర్ ల్యాండ్ (సౌత్ ఆఫ్రికా)
- ప్రపంచంలో అత్యధిక వజ్రాలు నిల్వలు కల్గిన ప్రాంతం కింబర్లీ (సౌత్ ఆఫ్రికా)
- ప్రపంచంలో అత్యధిక రాగి నిల్వలు కల్గిన ప్రాంతం జింబాబ్వే, జాంబియా
- ఈ ఖండం నుండి కాఫీ, తేయాకు, రబ్బరు, పొగాకు వంటి ఉత్పత్తులను పెద్ద మొత్తంలో ఎగుమతి చేస్తున్నారు.
- నైజీరియా దేశం : రాజధాని - అబూజా
- ఈ దేశ ప్రధాన ఆర్థిక వనరు : పెట్రోలియం
- 1960లో బ్రిటన్ నుండి స్వాతంత్ర్యం పొందింది.
- 1958 నుండి చమురు ఉత్పత్తులను ఎగుమతి చేయడం ప్రారంభించారు.

**పంటలు :** కోకో, రబ్బరు, పామాయిల్

- కోకో గింజల నుండి చాకోలెట్ తయారు చేస్తారు.

### ప్రాక్టీస్ ప్రశ్నలు

**1. క్రింది వాటిని పరిశీలింపుము**

ప్రతిపాదన (ఎ) : కర్కటరేఖ, మకరరేఖల మధ్య గల ప్రాంతం ఉష్ణమండల ప్రాంతం.

కారణం (ఆర్) : ఆయన రేఖలకు ఉత్తరం, దక్షిణంగా ఉన్న ప్రాంతం సమశీతోష్ణ ప్రాంతాలు.

1. (ఎ) మరియు (ఆర్) రెండూ సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ.
2. (ఎ) మరియు (ఆర్) సరైనవే మరియు (ఎ)కి (ఆర్) సరియైన వివరణ కాదు.
3. (ఎ) నిజమైనది కాని (ఆర్) నిజమైనది కాదు.
4. (ఎ) నిజమైనది కాదు కాని (ఆర్) నిజమైనది.

**2. క్రింది వాటిని జతపరుచుము :**

| నదులు | ప్రవహించు దేశాలు |
|---|---|
| 1. కాంగోనది | ఎ. గినియా, మోలి |
| 2. జాంబెజి | బి. ఉగాండా, దక్షిణ సూడాన్ |
| 3. నైలు నది | సి. అంగోలా, జాంబియా |
| 4. నైజర్ నది | డి. కాంగో |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి
4. 1-డి, 2-ఎ, 3-బి, 4-సి

**3. భూమధ్యరేఖను రెండు సార్లు దాటుతున్న నది ఏది?**

1. నైలు 2. నైజర్
3. కాంగో 4. జాంబెజి

**4. క్రింది వాటిలో నైలు నది గురించి సరైన వ్యాఖ్యలను గుర్తించండి?**

ఎ. ఇది ప్రంపంచంలోనే పొడవైన నది
బి. ఇది విక్టోరియా సరస్సు వద్ద జన్మిస్తుంది.
సి. సహారా ఎడారి గుండా ప్రవహించు ఏకైకనది
డి. ఈ నదిని ఈజిప్టు వర ప్రసాదంగా పిలుస్తారు.

1. ఎ మరియు బి 2. బి మరియు సి
3. ఎ,బి మరియు సి 4. ఎ,బి,సి,డి

**5. ఆఫ్రికా ఖండం యొక్క సరిహద్దులను దృష్టిలో ఉంచుకొని క్రింది వాటిలో సరిగ్గా జతచేసిన దానిని గుర్తించుము.**

| | |
|---|---|
| 1. ఉత్తరం | ఎ. హిందూ మహాసముద్రం / ఎర్రసముద్రం |
| 2. దక్షిణం | బి. మధ్యదరా సముద్రం |
| 3. తూర్పు | సి. అట్లాంటిక్ మహా సముద్రం |
| 4. పడమర | డి. అంటార్కిటికా / దక్షిణ మహాసముద్రం |

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
2. 1-బి, 2-డి, 3-ఎ, 4-సి
3. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
4. 1-సి, 2-డి, 3-ఎ, 4-బి

**6. ఆఫ్రికా ఖండంలో విరివిగా లభించు ఖనిజాలను గుర్తించుము**

1. బొగ్గు, బంగారం, మైకా
2. ఇనుము, మాంగనీస్, బంగారం
3. బొగ్గు, రాగి, తగరం
4. వజ్రాలు, మైకా, సీసం

**7. ఆఫ్రికా ఖండం గుండా ఏ అక్షాంశాలు ప్రయాణం చేస్తున్నవి**

A. కర్కటక రేఖ B. భూమధ్య రేఖ
C. మకర రేఖ

1. A మాత్రమే 2. A మరియు B
3. A మరియు C 4. A, B మరియు C

**8. ప్రపంచంలో బంగారం ఎక్కువగా దొరుకుతున్న టువంటి ప్రాంతం?**

1. కింబర్లీ
2. విత్ వాటర్ సాండ్
3. కాంగో పరివాహక ప్రాంతం
4. సహారా ఎడారి

**9. ప్రపంచంలో అత్యధిక ఉష్ణోగ్రత ఎక్కడ నమోదు అవుతుంది?**

1. వ్లాడి వొస్టుక్
2. జై సల్మేర్ థార్ ఎడారి
3. అజీజియా
4. రామ గుండం

**10. క్రింది వానిలో సరైన అంశాలను గుర్తించండి.**

ఏ. ఆఫ్రికా ఖండాన్ని చీకటి ఖండంగా పిలుస్తారు.
బి. అత్యధికంగా వేడి గల ఖండం ఆఫ్రికా ఖండం.
సి. అత్యధిక దేశాలు గల ఖండం ఆఫ్రికా ఖండం.
డి. మధ్యధర సముద్రానికి దిగువన ఉన్నటువంటి ఖండం ఆఫ్రికా ఖండం.

1. ఏ మరియు బి 2. బి మరియు సి
3. ఏ బి మరియు సి,
4. ఏ బి సి మరియు డి

**జవాబులు:** 1)1, 2)2, 3)3, 4)4, 5)2, 6)3 7)4 8) 2 9)3 10)4

పాదం సుధాకర్
ఫ్యాకల్టీ, హైదరాబాద్.



# SSC, RRB, PSC Police, Bank Exams

# REASONING CODING-DECODING

(Continued from last week...)

11. If DOCTOR is coded as 12 45 9 60 45 54; then how HOSPITAL would be coded?
    A) 12 46 60 9 45 54
    B) 24 45 57 48 27 60 3 36
    C) 25 24 57 48 27 60 3 36
    D) 24 45 58 48 25 60 3 36
    Ans. : B
    Sol. :
    DOCTOR :

| D | O | C | T | O | R |
|---|---|---|---|---|---|
| 4x3 | 15x3 | 3x3 | 20x3 | 15x3 | 18x3 |
| 12 | 45 | 9 | 60 | 45 | 54 |

Similarly :
H = 8 x 3 =24
O = 15 x 3 =45
S = 19 x 3 =57
P = 16 x 3 =48
I = 9 x 3 =27
T = 20 x 3 =60
A = 1 x 3 = 3
L = 12 x 3 =36
HOSPITAL
24 45 57 48 27 60 3 36

12. If COMPUTER is coded as 5 17 15 18 23 22 7 20, then how PRINT ING would be coded?
    A) 18 20 11 16 22 11 16 9
    B) 18 21 12 16 22 11 16 9
    C) 18 20 11 17 22 12 16 9
    D) 18 20 11 16 22 11 17 9
    Ans. : A

| A | B | C | D | E | F | G | H | I | J | K | L | M |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 |
| N | O | P | Q | R | S | T | U | V | W | X | Y | Z |
| 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 | 25 | 26 |

Sol. :
COMPUTER = 5 17 19 18 23 22 7 20
C --> 3+2 =5
O --> 15+2 =17
M --> 13+2 =15
P --> 16+2 =18
U --> 21+2 =23
T --> 20+2 =22
E --> 5+2 =7
R --> 18+2 =20
Similarly :
P--> 16+2 = 18
R--> 18+2 = 20
I--> 9+2 = 11
N--> 14+2 = 16
T--> 20+2 = 22
I--> 9+2 = 11
N--> 14+2=16
G--> 7+2 = 9
From the above analysis, each letter is adding +2
PRINTING : 18 20 11 16 22 11 16 9

13. If DFHJNPT is coded as 2 3 4 5 7 8 10; then how NJPRXTZ would be coded?
    A) 7 5 8 9 12 10 13
    B) 5 7 8 9 12 10 13
    C) 7 5 8 9 12 10 13
    D) 6 5 8 9 12 10 13
    Ans. : C
    Solution : DFHJNPT coded as 2 3 4 5 7 8 10
    From the above data
    D : 4/2 = 2
    F : 6/2 = 3
    H : 8/2 = 4
    J :10/2 = 5
    N : 14/2 = 7
    P : 16/2 = 8
    T :20/2=10
    Each alphabet number is divided by 2
    Similarly NJPRXTZ is coded as
    N---> 14/2 = 7
    J---> 10/2 = 5
    P---> 16/2 = 8
    R---> 18/2 = 9
    X---> 24/2 = 12
    T---> 20/2 = 10
    Z---> 26/2 = 13
    NJPRXTZ = 7 5 8 9 12 10 13

14. If COMPETITIVE coded as 0 12 10 13 2 17 6 17 6 19 2; then how ENVIRONMENT would be coded as ?
    A) 2 11 19 6 15 12 11 10 2 11 17
    B) 2 11 18 6 15 12 11 10 2 11 17
    C) 2 11 19 7 16 13 11 10 2 11 17
    D) 2 11 19 7 17 14 12 10 2 1 17
    Ans. : A
    Sol. : From the given data, COMPETITIVE is coded as 0 12 10 13 2 17 6 17 6 19 2; now
    C----> 3-3 =0
    O----> 15-3 =12
    M---->13-3 = 10
    P---->16-3 = 13
    E---->5-3 = 2
    T---->20-3 = 17
    I---->9-3 = 6
    T---->20-3 =17
    I---->9-3 = 6
    V---->22-3 =19
    E---->5-3 = 2
    Each alphabet number is subtracted by 3;
    Similarly
    ENVIRONMENT is coded as
    E --> 5-3 = 2
    N -->14-3 = 11
    V -->22-3 = 19
    I -->9-3 = 6
    R -->18-3 =15
    O -->15-3 = 12
    N -->14-3 = 11
    M -->13 = 310
    E -->5-3 = 2
    N -->14-3 = 11
    T -->20-3 = 17
    Hence,
    ENVIRONMENT is
    2 11 19 6 15 12 11 10 2 11 17


15. If DEFJKYZ is coded as 4 5 6 10 11 25 26, then how KJZRYMDA would be coded?
    A) 10 11 26 18 25 13 4 1
    B) 11 10 25 18 25 13 4 1
    C) 11 10 26 18 25 13 4 1
    D) 11 10 26 17 25 13 4 2
    Ans. : C
    Sol. :

| D | E | F | J | K | Y | Z |
|---|---|---|---|---|---|---|
| 4 | 5 | 6 | 10 | 11 | 25 | 26 |

Similarly

| K | J | Z | R | Y | M | D | A |
|---|---|---|---|---|---|---|---|
| 11 | 10 | 26 | 18 | 25 | 13 | 4 | 1 |

Therefore KJZRYMDA = 11 10 26 18 25 13 4 1



Dr.M.Reddi Ramu,
Associate Proffessor
Viswam Engineering College, Angallu.

# ఎకానమి

## APPSC, TGPSC గ్రూప్-1, 2, JL, DL

(గత వారం తరువాయి...)

**భారత ఆర్థిక సంఘం**

**15. ఫైనాన్స్ కమిషన్ సమర్పించిన నివేదిక పబ్లిక్ డొమైన్‌లో ఎపుడు అందుబాటులో ఉంటుంది?**
ఎ. నివేదికను రాష్ట్రపతికి సమర్పించిన తర్వాత
బి. రాష్ట్రపతి ఆమోదించిన తర్వాత
సి. నివేదికను ప్రధానమంత్రి ఆమోదించిన తర్వాత
డి. నివేదికను పార్లమెంటులో ప్రవేశపెట్టిన తర్వాత
జవాబు : డి

**16. ఈ క్రింది వారిలో 15వ ఆర్థిక సంఘం సభ్యులు కానివారు**
1. అశోక్ లహరి, రమేష్ చంద్
2. గోవిందరావు, అభిజిత్ సేన్ గుప్తా
3. అజయ్ నారాయణ్ ఝా, అనూప్ సింగ్
4. సుష్మానాథ్, సుదీప్త్ ముండే

ఎ. 1,2 బి. 3,4
సి. 2,4 డి. 1,4
జవాబు : సి

**17. ఈ క్రింది వాటిని జతపరుచుము**
ఎ. 3వ ఆర్థిక సంఘం 1. ఎన్.కె.పి. సాల్వే
బి. 6వ ఆర్థిక సంఘం 2. ఎ.ఎమ్. ఖుస్రో
సి. 9వ ఆర్థిక సంఘం 3. ఎ.కె. చందా
డి. 11వ ఆర్థిక సంఘం 4.కె. బ్రహ్మానందరెడ్డి

ఎ. ఎ-1,బి-2,సి-3,డి-4
బి. ఎ-4,బి-3,సి-2,డి-1
సి. ఎ-3,బి-4,సి-1,డి-2
డి. ఎ-2,బి-3,సి-1,డి-4
జవాబు : సి

**18. 10వ ఆర్థిక సంఘం ఛైర్మన్ ఎవరు?**
ఎ. కె.సి. పంత్ బి. ఏ.కె. చందా
సి. వై.వి. రెడ్డి డి. మహావీర్ త్యాగి
జవాబు : ఎ

**19. పదహారవ ఆర్థిక సంఘం తన సిఫార్సులను ఎప్పటివరకు అందుబాటులో ఉంచాలని అభ్యర్థించబడింది?**



ఎ. అక్టోబరు 31, 2024
బి. అక్టోబరు 31, 2025
సి. ఏప్రిల్ 1, 2026 డి. ఏప్రిల్ 5, 2026
జవాబు : బి

**20. పదహారవ ఆర్థిక సంఘం సభ్యులు కానివారు క్రింది వానిలో ఎవరు?**
ఎ. డా. నిరంజన్ రాజాధ్యక్ష మరియు డా. సౌమ్య కాంతి ఘోష్
బి. అజయ్ నారాయణ్ ఝా మరియు శ్రీమతి అన్నీ జార్జ్ మాథ్యూ
సి. అభిజిత్ సేన్ గుప్తా మరియు సుదీప్త్ ముండే
డి. అనూప్ సింగ్ మరియు అశోక్ లహరి
1. ఎ మరియు సి 2. సి మరియు డి
3. ఎ మరియు డి 4. బి మరియు డి
జవాబు : 2

**21. ఆంధ్రప్రదేశ్ మొదటి ఆర్థిక సంఘం ఛైర్మన్ ఎవరు?**
ఎ. ఎమ్.ఎల్. కాంతారావ్
బి. ఎన్. మహేందర్ రెడ్డి సి. లక్ష్మణస్వామి
డి. సిరిసిల్ల రాజయ్య
జవాబు : సి

**22. భారతదేశ పంచవర్ష ప్రణాళికలకు సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది తప్పు?**
ఎ. పేదరిక నిర్మూలన అనేది ఐదవ పంచవర్ష ప్రణాళిక యొక్క ప్రధాన ఉద్దేశాలలో ఒకటి.
బి. స్థిరత్వంతో కూడిన వృద్ధిని సాధించడం నాల్గవ పంచవర్ష ప్రణాళిక యొక్క ఉద్దేశాలలో ఒకటి.
సి. ఏడవ పంచవర్ష ప్రణాళిక ఆహారం, ఉపాధి మరియు ఉత్పాదకతపై దృష్టి సారించింది.
డి. సమ్మిళిత వృద్ధి (ఇంక్లూజివ్ గ్రోత్) ని సాధించడం తొమ్మిదవ ప్రణాళిక యొక్క ప్రధాన ఉద్దేశ్యం.
జవాబు : డి

**23. భారతదేశ ఆర్థిక సంఘానికి సంబంధించి క్రింది వ్యాఖ్యలలో ఏది తప్పు?**
ఎ.భారత రాజ్యాంగంలోని 12వ భాగంలో 280 నిబంధన ఆర్థిక సంఘం గూర్చి తెలుపును.
బి. ఆర్థిక సంఘం రాజ్యాంగ బద్ధ సంస్త.
సి. ఆర్థిక సంఘం ఛైర్మన్, సభ్యులను రాష్ట్రపతి నియమిస్తాడు.
డి. రాష్ట్రపతి ప్రతి 6 సంవత్సరములకు ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తారు.
జవాబు : డి



ఎం.అన్నారెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ
హనుమకొండ.

# అంతర్జాతీయం

**జూలై 15 - జూలై 21**

- బంగ్లాదేశ్‌లో వివాదాస్పదంగా మారిన ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోటాను తగ్గించాలని ఆ దేశ సుప్రీంకోర్టు ఆదేశించింది. స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాలకు 30 శాతం కోటా కల్పిస్తూ బంగ్లా ప్రభుత్వం ఇటీవల రిజర్వేషన్లను ప్రవేశ పెట్టింది. దాంతో గత కొన్ని రోజులుగా రిజర్వేషన్ లకు వ్యతిరేకంగా చేస్తున్న ఆందోళనలో 100మందికి పైగా మరణించారు.
- ఉప్పాసలా యూనివర్సిటీ (స్వీడన్), డెర్బీ యూనివర్సిటీ (యుకే)కి చెందిన భూగర్భ శాస్త్రవేత్తలు ప్రపంచానికి ఇప్పటివరకు తెలియని ఓ చిన్న ఖండం ఒకటి కెనడా, గ్రీన్‌ల్యాండ్ మధ్య 'డేవిస్ జలసంధి' కింద ఉందని గుర్తించారు.
- మైక్రోసాఫ్ట్ విండోస్‌లో తలెత్తిన సాంకేతిక సమస్య 'బ్లూ స్క్రీన్ ఎర్రర్ ఆఫ్ డెత్' ప్రభావం ప్రపంచ వ్యాప్తంగా వివిధ సేవలపై ప్రభావం చూపింది. మైక్రోసాఫ్ట్ సేవల్లో అంతరాయం ఏర్పడి విమాన సర్వీసులు, బ్యాంకింగ్, మీడియా రంగాలు తీవ్రంగా ప్రభావిత మయ్యాయి.
- అమెరికాలో రిపబ్లికన్ పార్టీ ఉపాధ్యక్ష అభ్యర్థిగా పోటీపడనున్న జేడీ వాన్స్ సతీమణి ఉషా చిలుకూరి భారతీయ సంతతికి చెందిన తెలుగు వ్యక్తి.
- నేపాల్ నూతన ప్రధాని గా కేపీ శర్మ ఓలీ ప్రమాణ స్వీకారం చేశారు.
- ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధాన్ని ముగించేలా భారత్ చొరవ తీసుకోవాలని అమెరికా విజ్ఞప్తి చేసింది.
- స్పేస్ఎక్స్ హెడ్‌క్వార్టర్స్ కాలిఫోర్నియా నుంచి టెక్సాస్ తరలింపు..ప్రపంచ కుబేరుల్లో ఒకరైన ఎలాన్ మస్క్
- మాజీ ప్రధాని ఇమ్రాన్ పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్(పీటీఐ)పై నిషేధం విధించనున్నట్లు పాకిస్థాన్
- యూరోపియన్ కమిషన్ అధ్యక్షుడిగా ఉర్సులా వాన్ డెర్ లెయెన్ మరోసారి ఎన్నికయ్యారు.
- దక్షిణ కొరియా వినోద కార్యక్రమాలు వీక్షించి నందుకు 30 మంది టీనేజర్లకు ఉత్తర కొరియా ఉరి శిక్ష అమలు చేసిందని దక్షిణ కొరియా మీడియా పేర్కొంది.
- స్విస్ ఓపెన్ పురుషుల డబుల్స్ ఫైనల్లో బాంబ్రీ, అల్బనో ఒలివెట్టీ జోడీ విజేతగా నిలిచింది.

# రాష్ట్రీయం

**జూలై 15 - జూలై 21**

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మూడు కొత్త విమానాశ్రయాలను కుప్పం, దగదర్తి, మూలాపేటలో నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. జూన్ 2026 నాటికి భోగాపురం విమానాశ్రయ నిర్మాణం పూర్తి అవుతుందన్నారు.
- ఏపీలో ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు.
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లుకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది.
- ప్రతిష్ఠాత్మక 'శ్రీ దాశరథి కృష్ణమాచార్య అవార్డు'ను 2024 సంవత్సరానికి జూకంటి జగన్నాథంకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.
- తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పబ్లిక్ అఫైర్స్ సలహాదారుగా మాజీ ఎంపీ కే కేశవరావు సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు.
- యూపీఎస్సీ సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన తెలంగాణ అభ్యర్థులకు రూ. లక్ష ఆర్థిక సాయం అందించనున్న 'రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం' పథకాన్ని ప్రారంభించారు.

# జాతీయం

**జూలై 15 - జూలై 21**

- యూపీఎస్సీ చైర్మెన్ మనోజ్ సోనీ రాజీనామా చేశారు. ఆయన 2023, మే 16వ తేదీన యూపీఎస్సీ చైర్మెన్‌గా ప్రమాణస్వీకారం చేశారు. ఐతే రాజీనామాను ఇంకా ఆమోదం పొందాల్సి ఉంది.
- ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో అత్యధిక ఫాలోవర్లు కలిగిన ప్రపంచ నేతగా (మోదీను ఫాలో అవుతున్నవారి సంఖ్య 10 కోట్లను దాటింది.) ప్రధాని మోదీ రికార్డు సృష్టించారు.
- రాజస్థాన్, మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లోని గిరిజన ప్రాంతాలను విడదీసి 49 జిల్లాలతో 'భిల్ ప్రదేశ్'ను ఏర్పాటు చేయాలని గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు.
- ఛత్రపతి శివాజీ వినియోగించిన వ్యాఘ్ నఖ్ (పులిపంజా ఆకారంలో ఉండే ఆయుధం)లండన్ మ్యూజియం భారత్‌కు తీసుకు వచ్చారు.
- కేంద్ర ప్రభుత్వం నీతి ఆయోగ్‌ను పునర్వ్యవస్థీకరించింది. చైర్ పర్సన్‌గా ప్రధాని నరేంద్ర మోదీ కొనసాగుతారు.
- సుప్రీంకోర్టుకు ఇద్దరు కొత్త జడ్జీలను నియమించారు. జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్, జస్టిస్ ఆర్ మహాదేవన్‌లచేత సుప్రీంకోర్టు జడ్జీలుగా రాష్ట్రపతి



ద్రౌపది ముర్ము ప్రమాణ స్వీకారం చేయించారు. దీనితో సుప్రీంలో జడ్జీల సంఖ్య 34కి చేరింది.
- మధ్యప్రదేశ్‌లోని ధార్ లో ఉన్న భోజశాల-కమల్ మౌలా మసీదు ప్రాంగణంలో సైంటిఫిక్ సర్వే నివేదికను ఏఎస్ఐ హైకోర్టుకు సమర్పించింది.
- ఒడిశాలోని పూరీలో 12వ శతాబ్దానికి చెందిన జగన్నాథుడి ఆలయ రత్న భాండాగారం 46 ఏండ్ల తర్వాత తెరుచుకొన్నది.
- పూరీ జగన్నాథ ఆలయంలోని రత్నభాండాగారం నుంచి విలువైన వస్తువుల తరలింపు సందర్భంగా గత యుద్ధాల్లో ఉపయోగించిన కత్తులు, ఈటెలు, బరిశెలు వంటి పురాతన ఆయుధాలు బయటపడ్డాయి.
- ప్రపంచవ్యాప్తంగా మానవుల సగటు ఆయుర్దాయం 2050 నాటికి 5 ఏళ్లు పెరుగుతున్నదని 'లాన్సెట్' జర్నల్ నివేదిక వెల్లడించింది. 2050 నాటికి స్త్రీ పురుషులు జీవితకాలం 73.6 ఏళ్ల నుంచి 78.1 ఏళ్లకు పెరిగే అవకాశముందని ఈ నివేదిక అంచనా వేసింది.
- బంగ్లాదేశ్ హింసలో బాధితులుగా మారిన వారు పశ్చిమ బెంగాల్ వస్తే వారికి ఆశ్రయం కల్పిస్తామని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మమతా బెనర్జీ పేర్కొన్నారు.
- కన్వార్ యాత్ర జరిగే మార్గంలో ఆహార పదార్థాలు విక్రయించే యజమానులు విధిగా తమ పేర్లను బోర్డు మీద ప్రదర్శించాలని ఉత్తరప్రదేశ్ స్పష్టం చేసింది.
- అమెరికాలో భారత రాయబారిగా విదేశీ వ్యవహారాల శాఖ మాజీ కార్యదర్శి వినయ్ క్వాత్రా నియమితులయ్యారు.
- భారత 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల థీమ్‌గా 'వికసిత్ భారత్'ను ఎంపిక చేసినట్లు అధికారులు ప్రకటించారు. 2047 నాటికి భారత్‌ను 'అభివృది చెందిన దేశం'గా మార్చే ధ్యేయంతో ఈ థీమ్‌ను రూపొందించారు.
- విదేశీ గడ్డపై భారత తొలి జనఔషధి కేంద్రాన్ని మారిషస్‌లో జైశంకర్ ప్రారంభించారు.






# వీక్లీ రౌండప్

---

### తెలంగాణ గ్రూప్-2 పరీక్ష వాయిదా..

ఆగస్ట్ 7, 8 తేదీల్లో ఈ పరీక్షలు జరగాల్సిన తెలంగాణ గ్రూప్-2 పరీక్షను అభ్యర్థుల కోరిక మేరకు వాయిదా వేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ గ్రూప్-2 పరీక్షలను డిసెంబర్‌లో నిర్వహిస్తారు. కొత్త తేదీలను త్వరలోనే ప్రకటించనుంది. తెలంగాణ డీఎస్సీ పరీక్షకు, గ్రూప్-2కి మధ్య వారం వ్యవధి మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో అభ్యర్థుల కోరిక మేరకు గ్రూప్-2 వాయిదా వేశారు. 783 పోస్టులతో టీఎస్‌పీఎస్సీ గ్రూప్-2 ఉద్యోగ ప్రకటన విడుదల కాగా రాష్ట్రవ్యాప్తంగా 5.51 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. అనంతరం గతేడాది ఆగస్టు 29, 30న గ్రూప్-2 పరీక్ష నిర్వహిస్తామని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. అభ్యర్థుల కోరిక మేరకు వాయిదా వేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు పరీక్షలను నవంబరు 2, 3 తేదీలకు రీషెడ్యూలు చేసింది. నవంబర్ 3వ తేదీ నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావడంతో ఈ పరీక్షలను మళ్లీ 2024 జనవరి 6, 7 తేదీలకు రీషెడ్యూలు చేసింది. కానీ రాష్ట్రంలో కొత్తగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావటంతో ఆగస్టు 7, 8 తేదీల్లో గ్రూప్-2 పరీక్షలు ఉంటాయని తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మరోసారి ప్రకటన చేసింది. ప్రస్తుతం రాష్ట్రంలో డీఎస్సీ పరీక్షలు నడుస్తున్నాయి. ఈ పరీక్షలు పూర్తి అయిన వెంటనే గ్రూప్-2 పరీక్షలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తమకు కొంత గడువు కావాలని ఉద్యోగార్థులు కొద్దిరోజులుగా ఆందోళన చేస్తున్నారు. మొదట వాయిదాను తిరస్కరించిన ప్రభుత్వం నిరుద్యోగుల ఆందోళన నేపథ్యంలో తాజాగా గ్రూప్-2 పరీక్షను డిసెంబర్‌కు వాయిదా వేసింది.

### ఏపీ ఎంసెట్ కౌన్సెలింగ్..

ఆంధ్రప్రదేశ్‌లో ఇంజినీరింగ్ ప్రవేశాల ప్రక్రియ కొనసాగుతోంది. ఫస్ట్ ఫేజ్ కౌన్సెలింగ్‌లో భాగంగా ఇప్పటికే ధ్రువపత్రాల పరిశీలనతో పాటు వెబ్ ఆప్షన్లు ఎంచుకున్న వారికి జులై 17న సీట్లను కేటాయించారు. విద్యార్థులు పొందే కాలేజీ సీట్ల వివరాలను https://eapcet-sche.aptonline.in/EAPCET లింక్‌పై క్లిక్ చేసి తెలుసుకోవచ్చు. ఇందులో మీ హాల్ టికెట్ నెంబర్, పుట్టిన తేదీని ఎంట్రీ చేస్తే మీ అలాట్ మెంట్ అర్డర్ డిస్ ప్లే అవుతుంది. సీట్ల పొందిన విద్యార్థులు జులై 17వ తేదీ నుంచి జులై 22వ తేదీ వరకు ఆయా కాలేజీల్లో రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది.




జులై 19వ తేదీ నుంచి తరగతులు ప్రారంభం అవుతాయని ఇప్పటికే అధికారులు ప్రకటించారు. త్వరలో బీ-ఫార్మసీ అడ్మిషన్ల కు సంబంధించి ప్రత్యేకంగా నోటిఫికేషన్ కూడా విడుదల చేయనున్నారు.

## విద్య, ఉద్యోగ సమాచారం

ఈ ఏడాది ఏపీ ఈఏపీసెట్-2024 పరీక్షలను కాకినాడ జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా 142 పరీక్ష కేంద్రాల్లో మే 16 నుంచి 23 వరకు పరీక్షలు జరిగాయి. ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 3,62,851 మంది దరఖాస్తు చేసుకోగా.. అందులో 3,39,139 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఇంజినీరింగ్ విభాగంలో 2,74,213 మంది దరఖాస్తు చేసుకోగా.. 2,58,374 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 1,95,092 మంది ఉత్తీర్ణత సాధించారు. అగ్రికల్చర్ విభాగంలో 88,638 మంది దరఖాస్తు చేసుకోగా 80,766 మంది పరీక్షకు హాజరయ్యారు. వీరిలో 70,352 మంది ఉత్తీర్ణత సాధించారు.

### నీట్ పీజీ 2024 టెస్ట్ సిటీల జాబితా విడుదల..

నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్ పోస్ట్ గ్రాడ్యుయేట్ ఎగ్జామ్ 2024 టెస్ట్ సిటీల జాబితాను నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ విడుదల చేసింది. పరీక్షకు దరఖాస్తు చేసుకున్న, ఆగస్టు 11వ తేదీ పరీక్షకు హాజరుకానున్న అభ్యర్థులందరూ చెక్ చేసుకోవచ్చు. అధికారిక వెబ్‌సైట్ https://natboard.edu.in లో జాబితా చెక్ చేసుకోవచ్చు.

నీట్ పీజీ 2024 పరీక్ష దేశవ్యాప్తంగా 185 పరీక్షా నగరాల్లో నిర్వహించనున్నారు. ఆగస్టు 8వ తేదీన పరీక్ష కోసం విడిగా అడ్మిట్ కార్డులు విడుదల చేయనున్నారు. జూన్ 23, 2024వ తేదీన విడుదల చేసిన అడ్మిట్ కార్డ్ చెల్లుబాటు కావు. అభ్యర్థులందరూ తమ ప్రాధాన్య పరీక్ష నగరాల ఆప్షన్లను ఉపయోగించడం ద్వారా వారి పరీక్ష నగరాన్ని మళ్లీ ఎంచుకోవచ్చు. ఆగస్టు 8వ తేదీన అడ్మిట్ కార్డ్‌లను విడుదల చేస్తారు. అభ్యర్థులు తమ రిజిస్ట్రేషన్ నంబర్ మరియు పుట్టిన తేదీని ఎంటర్ చేసి అడ్మిట్‌కార్డులను చెక్ చేసుకుని డౌన్‌లోడ్ చేసుకోవాల్సి ఉంటుంది. నీట్ పీజీ పరీక్ష 2024 ఆగస్టు 11న జరగనుంది. అయితే అభ్యర్థులు పరీక్ష రాసేందుకు అనుమతించే షిఫ్ట్ (ఉదయం లేదా మధ్యాహ్నం) ఎంపికను వినియోగించుకోలేరు. రెండు షిఫ్టులకు సంబంధించిన పరీక్ష సమయాలను తగిన సమయంలో నోటిఫై చేస్తారు.

### జులై 30వ పీజీఈసెట్ 2024 కౌన్సెలింగ్..

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ, ప్రైవేట్ ఇంజినీరింగ్, ఫార్మసీ కళాశాలల్లో 2024-25 విద్యా సంవత్సరానికి గానూ ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంఆర్క్ కోర్సుల్లో సీట్ల భర్తీకి సంబంధించి కౌన్సెలింగ్ షెడ్యూల్ విడుదలైంది. మొత్తం 2 విడతల్లో కౌన్సెలింగ్ జరగనుంది. జులై 30వ తేదీన పీజీఈసెట్ తొలి విడత కౌన్సెలింగ్ ప్రారంభం అవుతుంది. ఈ ఏడాది నిర్వహించిన పీజీఈసెట్‌లో మొత్తం 18,829 మంది అభ్యర్థులు ఉత్తీర్ణులయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆయా కాలేజీల్లో కేవలం 8 వేల సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఆగస్టు 31వ తేదీ నుంచి తరగతులు ప్రారంభమవుతాయి.